అక్షర విజేత

మంగళవారం-14-అక్టోబర్- 2025

, Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి: ఇజ్రాయెల్ ప్రభుత్వం



కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారన్న ఇజ్రాయెల్

ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ స్టాండింగ్ ఒవేషన్

వచ్చే సంవత్సర నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదిస్తామన్న ఇజ్రాయెల్

## దగ్గుమందుతో చిన్నారుల మృతి.. తమిళనాడులో కోల్డ్‌రిఫ్ కంపెనీ మూసివేత



అనుమతులు రద్దు చేసినట్లు తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ విభాగం వెల్లడి

రాష్ట్రంలోని ఇతర ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశం

ఇదిమరకే కంపెనీ యజమానిని అరెస్టు చేసిన దర్యాప్తు బృందం

## ఆర్థిక వృద్ధి రహస్యం ఛేదించారు... అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన




ఆర్థిక శాస్త్రంలో ఈ ఏడాది నోబెల్ బహుమతిని ముగ్గురు ప్రముఖ ఆర్థికవేత్తలు పంచు కున్నారు. జోయెల్ మోకిర్, ఫిలిప్ అగియాన్, పీటర్ హెావిట్‌లను 2025 సంవత్సరానికి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సోమవారం ప్రకటించింది. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వృద్ధిని ఎలా నడిపిస్తాయో వివరించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్... ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు రంగం సిద్ధం

సుమారు రూ.87,250 కోట్లతో భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం

ఢిల్లీలో ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య అవగాహన ఒప్పందం

విశాఖను ఏఐ సిటీగా మార్చడమే ప్రధాన లక్ష్యం

లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పన

సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.87,250 కోట్లు) భారీ పెట్టుబడితో 'గూగుల్ ఏఐ హబ్' ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో మిగతా..2లో



## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన సీఎం చంద్రబాబు...

విశాఖలో రూ. 86 వేల కోట్లకు పైగా పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

గూగుల్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం

కర్నూలు, విశాఖ కార్యక్రమాలకు ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం

అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై వినతి

రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు మద్దతు కోరిన సీఎం

## విశాఖ సీఐఐ సదస్సు: జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం



- నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- విజయవంతం చేసేందుకు ఇప్పటికే రంగంలోకి దిగిన మంత్రి లోకేశ్
- ముఖ్య అతిథిగా ప్రధాని మోదీని ఆహ్వానించాలని నిర్ణయం
- పెట్టుబడుల ఆకర్షణ, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంపే లక్ష్యమన్న సీఎం
- సదస్సుకు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యే అవకాశం

## జూబ్లీహిల్స్ లో 300 నామినేషన్?లు వేస్తాం.. రేవంత్ ప్రభుత్వానికి మాల జేఏసీ హెచ్చరిక




రేవంత్ సర్కర్ పై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న మాలలు

ఎస్సీ వర్గీకరణతో తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన

కాంగ్రెస్ పార్టీ ఓటమికి మాలలు కృషి చేయాలని జేఏసీ పిలుపు

ఎస్సీ వర్గీకరణ విధానంపై మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తీవ్ర నిరసనకు సిద్ధమైంది. ఈ విధానం వల్ల తమ సామాజికవర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో ఏకంగా 300 మందితో నామినేషన్లు వేయించనున్నట్లు సంచలన ప్రకటన చేసింది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తమ ఆవేదనను ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేసేందుకే మిగతా..2లో

# జూబ్లీహిల్స్‌లో పోరు ప్రారంభమైంది... నిజం, ధర్మం మన వైపు ఉంది: కేటీఆర్

- కాంగ్రెస్ గురించి తెలిసే గత ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు ఆ పార్టీని గెలిపించలేదన్న కేటీఆర్
- గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని వ్యాఖ్య
- అజారుద్దీన్‌కు ఇచ్చిన ఎమ్మెల్సీ కోర్టులో నిలబడదన్న కేటీఆర్



జూబ్లీహిల్స్‌లో పోరు మొదలైందని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. నిజం, ధర్మం కూడా బీఆర్ఎస్ పక్షానే ఉన్నాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగిస్తూ, కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ రెడ్డి గురించి హైదరాబాద్ నగర ప్రజలకు బాగా తెలుసని, అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కలేదని అన్నారు.

## మోగిన జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల నగారా.. నామినేషన్ల స్వీకరణ!




- జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల
- నేటి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ
- షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్లకు ఏర్పాట్ల పూర్తి
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినా, అభ్యర్థి భౌతికంగా హాజరుకావడం తప్పనిసరి

## తేజస్విపై పోటీపై సస్పెన్స్.. తన పేరు లేకుండానే రెండో జాబితా విడుదల చేసిన పీకే



జన్ సురాజ్ పార్టీ రెండో విడతలో 65 మంది అభ్యర్థుల జాబితా విడుదల

రెండు జాబితాల్లో కలిపి మొత్తం 116 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

తేజస్వి యాదవ్‌పై పోటీ చేస్తానని గతంలో ప్రకటించిన ప్రశాంత్ కిశోర్

రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) బీహార్ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై రాఘోపూర్ నుంచి పోటీ చేస్తానని మిగతా..2లో

## ఆ రైతులు చేసిన త్యాగం ప్రపంచంలోనే చరిత్రాత్మకం: సీఎం చంద్రబాబు

- రాజధాని అమరావతిలో సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్లలో రైతులు పడిన కష్టాలు, అవమానాలు చూశానన్న సీఎం
- హైదరాబాద్ తరహాలో అమరావతిని స్వయం సమృద్ధి నగరంగా తీర్చిదిద్దుతామని హామీ
- రైతులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, అందుకు ప్రభుత్వం సహకరిస్తుందని పిలుపు



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నూతన అధ్యాయం ప్రారంభమైంది. సీఎం చంద్రబాబు సోమవారం రాజధాని ప్రాంతంలో నిర్మించిన సీఆర్డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) కార్యాలయ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ భవనం ప్రారంభం కేవలం ఆరంభం మిగతా..2లో

## భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి



బెంగాల్ వరదలకు భూటాన్ నుంచి వచ్చిన నీరే కారణమన్న మమత

కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదని ఆరోపణ

వరదల కారణంగా ఇప్పటివరకు 32 మంది మృతి

పశ్చిమ బెంగాల్‌ను అతలాకుతలం చేసిన వరదల విషయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పొరుగు దేశమైన భూటాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. భూటాన్ నుంచి ఆకస్మికంగా వెల్లువెత్తిన నీటి ప్రవాహం వల్లే తమ రాష్ట్రంలో

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి: ఇజ్రాయెల్ ప్రభుత్వం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. ట్రంప్ వంటి వ్యక్తులు ప్రపంచానికి మరింత మంది అవసరమని ఆకాంక్షించింది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు బెంజమిన్ నేతన్యాహు ప్రభుత్వం ట్రంప్‌కు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనెసెట్ ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చింది. వచ్చే సంవత్సరం నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును ప్రతిపాదిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రజాప్రతినిధులు ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గాను లేచి నిలబడి రెండున్నర నిమిషాల పాటు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ఒహనా మాట్లాడుతూ, బందీల విడుదలకు ట్రంప్ కృషి చేశారని కొనియాడారు. యూదు ప్రజలు ఆయనను వేల సంవత్సరాలు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. ప్రపంచంలో శాంతిస్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ప్రపంచంలో ఎవరూ లేరని అన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసినందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్, నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగారు పావురాన్ని ట్రంప్‌కు కానుకగా ఇచ్చారు.

## దగ్గుమందుతో చిన్నారుల మృతి..
## తమిళనాడులో కోల్డ్‌రిఫ్ కంపెనీ మూసివేత

కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ సంస్థ శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు అనుమతులు రద్దు చేసినట్లు తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ విభాగం వెల్లడించింది. కంపెనీ మూసివేతకు కూడా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. రాష్ట్రంలోని ఇతర ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించినట్లు పేర్కొంది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు కారణంగా మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు మరణించారు. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారు చేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీలు నిర్వహించగా సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తెలిసినట్లు అధికారులు తెలిపారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించలేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే కంపెనీ యజమానిని అరెస్టు చేసింది. ఈరోజు ఉదయం ఫార్మా సంస్థకు చెందిన పలు ప్రాంగణాల్లో ఈడీ తనిఖీలు నిర్వహించింది. దగ్గు మందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ గుర్తించినట్లు మీడియా కథనాలు వచ్చాయి. రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని తేలింది. దగ్గు మందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్‌లోకి వచ్చిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారి తీసిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

## ఆర్థిక వృద్ధి రహస్యం ఛేదించారు...
## అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన

మొదటి పేజి తరువాయి

గత రెండు శతాబ్దాలుగా ప్రపంచం చూస్తున్న నిరంతర ఆర్థిక ప్రగతి వెనుక ఉన్న కీలక సూత్రాలను ఈ ముగ్గురు తమ పరిశోధనల ద్వారా వెలుగులోకి తెచ్చారు. మానవ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కొనసాగుతున్న ఈ వృద్ధి, కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసి నేటి మన సంపదకు పునాది వేసింది. ఈ ప్రగతికి వెనుక ఆవిష్కరణల పాత్రను అర్థమయ్యేలా చెప్పడమే వీరి పరిశోధనల సారాంశం. ఫిలిప్ అగియాన్, పీటర్ హొవిట్ కలిసి 'సృజనాత్మక విధ్వంసం' (%జతీమ్ఖ్‌అజవ ణవర్‌తీబవ్‌ఱశీఅ%) అనే సిద్ధాంతాన్ని రూపొందించారు. మార్కెట్‌లోకి ఒక కొత్త, మెరుగైన టెక్నాలజీ లేదా ఉత్పత్తి వచ్చినప్పుడు, పాత టెక్నాలజీపై ఆధారపడిన కంపెనీలు దెబ్బతింటాయని వీరు వివరించారు. ఈ ప్రక్రియ ఒకేసారి సృజనాత్మకంగా, అదే సమయంలో విధ్వంసకరంగా ఉంటుందని తెలిపారు. కొత్త ఆవిష్కరణ సమాజాన్ని ముందుకు తీసుకెళితే, పాత పద్ధతులు కనుమరుగవడం వల్ల జరిగే నష్టాన్ని 'విధ్వంసం'గా పేర్కొన్నారు. మరోవైపు, జోయెల్ మోకిర్ చారిత్రక ఆధారాలతో సాంకేతిక పురోగతికి, నిరంతర వృద్ధికి అవసరమైన పరిస్థితులను గుర్తించారు. ఒక ఆవిష్కరణ పనిచేస్తుందని తెలియడమే కాదు, అది 'ఎందుకు' పనిచేస్తుందో శాస్త్రీయంగా అర్థం చేసుకున్నప్పుడే దానిపై మరిన్ని కొత్త ఆవిష్కరణలు పుడతాయని ఆయన నొక్కిచెప్పారు. పారిశ్రామిక విప్లవానికి ముందు ఈ శాస్త్రీయ అవగాహన లోపించడం వల్లే వృద్ధి నిలిచిపోయిందని ఆయన వాదించారు. కొత్త ఆలోచనలను, మార్పును స్వీకరించే సమాజం కూడా ఎంతో ముఖ్యమని ఆయన తన పరిశోధనలో తేల్చారు. "ఆర్థిక వృద్ధిని తేలికగా తీసుకోలేమని ఈ విజేతల పరిశోధన స్పష్టం చేస్తోంది. మనం తిరిగి స్తబ్దతలోకి జారిపోకుండా ఉండాలంటే, సృజనాత్మక విధ్వంసానికి ఆధారమైన వ్యవస్థలను కాపాడుకోవాలి" అని ఎకనామిక్ సైన్సెస్ ప్రైజ్ కమిటీ ఛైర్మన్ జాన్ హాస్లర్ తెలిపారు.

## విశాఖ సీఐఐ సదస్సు
## జాతీయ, అంతర్జాతీయ నేతలకు లోకేశ్ ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించి, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సీఐఐ భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించారు. పలు దేశాల్లో పర్యటించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలకు, కీలక నేతలకు ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానాలు పంపుతూ సదస్సు విజయానికి మార్గం సుగమం చేస్తున్నారు. ఈ సదస్సు సన్నాహకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అమరావతి సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖ వేదికగా జరగనున్న ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావాలని, సరికొత్త ఆలోచనలకు ఇది వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దీంతో పాటు వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల సీఈవోలను కూడా సదస్సుకు పిలవాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' అనే థీమ్‌తో జరగనున్న ఈ సదస్సులో మొత్తం 13 సెషన్లు నిర్వహించనున్నారు. ఇందులో రక్షణ, ఏరోస్పేస్, హెల్త్ కేర్, క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి. జీ20 దేశాలతో పాటు యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యం నుంచి దాదాపు 40 దేశాల ప్రతినిధులు, 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మందికి పైగా దేశ, విదేశీ సీఈవోలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని ఈ అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించాలని చంద్రబాబు సూచించారు. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో కూడా విశాఖలోనే సీఐఐ సదస్సులు జరిగాయి. ఇప్పుడు నాలుగోసారి కూడా విశాఖే ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చందర్జిత్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన సీఎం చంద్రబాబు...



ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, టెక్ దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని, ఇందుకుగాను రూ. 86,000 కోట్లకు పైగా భారీ పెట్టుబడి పెట్టనుందని ప్రధానికి వివరించారు. ఈ చారిత్రాత్మక పెట్టుబడికి సంబంధించి మంగళవారం ఢిల్లీలోనే గూగుల్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనుందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ప్రధానికి వివరించారు.

### అమరావతి, పోలవరంపై ప్రత్యేక దృష్టి

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని, సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి సంస్థల నుంచి సుమారు రూ. 15-20 వేల కోట్ల నిధులు రానున్నాయని, దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, గత ఐదేళ్లలో జరిగిన జాప్యాన్ని అధిగమించేందుకు అనుసరిస్తున్న వ్యూహాలను ప్రధానికి సమగ్రంగా నివేదించారు.

### కీలక కార్యక్రమాలకు ప్రధానికి ఆహ్వానం

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు ముఖ్యమైన కార్యక్రమాలకు ప్రధాని మోదీని ఆహ్వానించారు. అక్టోబర్ 16న కర్నూలులో జరగనున్న జీఎస్టీ 2.0 రోడ్‌షోకు, అలాగే నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సును ప్రారంభించేందుకు రావాలని కోరారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లకు హబ్‌గా మార్చి, దేశంలోనే నంబర్ వన్ జీడీపీ సాధించే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానితో భేటీ అనంతరం ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలతో కూడా చర్చలు జరిపే అవకాశం ఉంది.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్... ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

మొదటి పేజి తరువాయి

ఒకటిగా నిలవబోతున్న ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరగనుంది. ఈ ఒప్పందంతో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు నగరంగా రూపాంతరం చెందనుంది. ఢిల్లీలోని మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత ఆవిష్కరణలలో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గత ఏడాది అక్టోబర్ 31న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలలో ఏపీలో



ప్రపంచస్థాయి ఏఐ ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారు. ఆ తర్వాత పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫలించి, ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చింది. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌ను గూగుల్ నిర్మించనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట ఏర్పాటు చేసి విశాఖను దేశ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. 2028-2032 మధ్య కాలంలో ఏటా సగటున రూ.10,518 కోట్లను రాష్ట్ర జీఎస్‌డీపీకి చేర్చనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. అంతేకాకుండా, గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుంది. మొత్తం ఐదేళ్లలో దాదాపు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుందని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు సింగిల్ విండో క్లియరెన్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, ప్లగ్-అండ్-ప్లే సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ చారిత్రాత్మక పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు మార్గం సుగమం అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఆ రైతులు చేసిన త్యాగం ప్రపంచంలోనే చరిత్రాత్మకం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

మాత్రమేనని, అమరావతి అభివృద్ధి ప్రస్థానం ఇప్పుడే మొదలైందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేనని, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

గత ఐదేళ్ల కష్టాలను గుర్తుచేసుకున్న సీఎం

గత ఐదేళ్లలో రాజధాని రైతులు, ముఖ్యంగా మహిళలు పడిన కష్టాలను, అవమానాలను తాను కళ్లారా చూశానని చంద్రబాబు అన్నారు. రాజధానిని ఎడారిగా, స్మశానంగా అభివర్ణించి అవహేళన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్న సమయంలో, తాను కూడా 'జోలె పట్టి' వారికి అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ ఉద్యమ ఫలితమే ఈరోజు మళ్లీ ఇక్కడ సమావేశం కావడానికి కారణమని అన్నారు. "మీ కష్టాలు, మీ త్యాగాలు నేను చూశాను. ఆ త్యాగాల ఫలితాలను మీరు మళ్లీ అనుభవించడానికి నేను అన్ని విధాలా సహకరిస్తాను" అని రైతులకు భరోసా ఇచ్చారు.

హైదరాబాద్ మోడల్‌తో అమరావతి నిర్మాణం

హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు కూడా తన విజన్‌ను చాలామంది ఎగతాళి చేశారని, కానీ అదే నగరం నేడు తెలంగాణకు 70% ఆదాయాన్ని అందిస్తోందని చంద్రబాబు గుర్తుచేశారు. "హైటెక్ సిటీ వద్ద ఎకరం లక్ష రూపాయలు పలికిన భూమి, ఈరోజు రాయదుర్గంలో రూ. 177 కోట్లకు చేరింది. అదే



అనుభవంతో, ప్రభుత్వ ధనం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా, ఇక్కడి భూముల విలువను పెంచి, సెల్ఫ్-మానిటైజేషన్ పద్ధతిలో అమరావతిని నిర్మిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే ల్యాండ్ పూలింగ్ విజయవంతమైన ఏకైక చరిత్ర అమరావతి అని కొనియాడారు.

ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

అమరావతికి ఉన్న భౌగోళిక అనుకూలతలను చంద్రబాబు వివరించారు. ఒకవైపు కృష్ణా నది (బ్లూ), మరోవైపు పచ్చని భూములు (గ్రీన్), ఆధునిక గ్రీన్ టెక్నాలజీ కలయికతో అమరావతి ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. వరద నీరు, మురుగు నీరు, కేబుల్స్ వంటి అన్నింటికీ ప్రత్యేకంగా 'సర్వీస్ డక్ట్‌లు' ఏర్పాటు చేస్తున్నామని, ఇలాంటి అత్యాధునిక మౌలిక వసతులు దేశంలో ఏ నగరానికీ లేవని పేర్కొన్నారు. రైతులు కేవలం రైతులుగానే మిగిలిపోకుండా, పారిశ్రామికవేత్తలుగా (ఆంట్రప్రెన్యూర్లుగా) ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక సాధారణ కుటుంబం నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన స్ఫూర్తిని ఉదాహరణగా చూపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉందని, ప్రధాని మోదీ 2047 నాటి వికసిత భారత్ లక్ష్యానికి ఏపీ ఇంజన్‌గా మారుతుందని అన్నారు. ఈ భవనం ప్రారంభంతో రాజధాని నిర్మాణ యాత్ర పునఃప్రారంభమైందని, త్వరలోనే రైతులతో మరోసారి సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ఇతర ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## జూబ్లీహిల్స్‌లో పోరు ప్రారంభమైంది...
## నిజం, ధర్మం మన వైపు ఉంది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని గుర్తుచేశారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు సైతం ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కానీ, ఒక్క ముస్లిం ఎమ్మెల్సీ కానీ లేరని ఆయన విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి పోటీ చేశారని, ఈసారి కూడా ఆయన టిక్కెట్ ఆశిస్తారని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయనను తప్పించేందుకు కేవలం కాగితంపై 'ఎమ్మెల్సీ' అని రాసి మోసం చేశారని విమర్శించారు. అజారుద్దీన్‌కు ఇచ్చే ఎమ్మెల్సీ నిలబడదని రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని ఆయన తెలిపారు. షేక్‌పేటలో కబరస్థాన్‌కు ఇచ్చిన స్థలం కూడా ఆర్మీకి చెందినదని, అది కూడా కోర్టులో నిలబడదని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పారని, అది కూడా కోర్టులో నిలబడలేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసినా ప్రజలను మోసం చేయడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను, మైనార్టీలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు గట్టిగా బుద్ధి చెబితే, ఢిల్లీలోని అధిష్ఠానం సైతం ఉలిక్కిపడుతుందని వ్యాఖ్యానించారు. ప్రజలు మోసపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం నెలకొందని అన్నారు. దుర్గాదేవిలాగా, కాళికాదేవిలాగా కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని ఇప్పుడు ప్రతి మహిళ అంటోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించిందని ఆయన ఆరోపించారు. ఒక ఇంట్లో అయితే ఏకంగా 43 దొంగ ఓట్లు నమోదు చేయించారని అన్నారు. కాంగ్రెస్ ఒక్కో వర్గానికి చాలా బాకీ పడిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పెన్షన్ పెంపు, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి ఇలా అన్నీ కాంగ్రెస్ బాకీలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

## జూబ్లీహిల్స్ లో 300 నామినేషన్?లు వేస్తాం..
## రేవంత్ ప్రభుత్వానికి మాల జేఏసీ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఈరోజు నిర్వహించిన సమావేశంలో మాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ మాట్లాడారు. గత ఐదు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎస్సీ వర్గీకరణ విధానం వల్ల గ్రూప్-3లోని 25 మాల కులాలకు విద్య, ఉద్యోగ, పదోన్నతుల్లో తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల అధ్యక్షులకు వినతి పత్రాలు ఇచ్చినా ఎవరూ స్పందించలేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలను అన్ని రంగాల్లో నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మందాల భాస్కర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.

మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ శాతం పెంచడంతో పాటు, మొదటి 20 రోస్టర్ పాయింట్లలో రెండు కేటాయించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి నాంది పలకాలని ఆయన మాల సమాజానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓటమికి కంకణం కట్టుకుంటామని హెచ్చరించారు. మాలల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించకపోతే, కాంగ్రెస్ పార్టీ అంతమే తమ పంతంగా నిరసన యుద్ధాన్ని కొనసాగిస్తామని మందాల భాస్కర్ స్పష్టం చేశారు.

## మోగిన జూబ్లీహిల్స్‌లో
## ఉప ఎన్నికల నగారా.. నామినేషన్ల స్వీకరణ!

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలైంది. ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రధాన పార్టీలు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల హడావుడి అధికారికంగా మొదలైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 13 నుంచి 21వ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 24వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 16 నాటికి ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగుస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఉప ఎన్నికకు సంబంధించి షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి సాయిరాంకు ఆయన సూచనలు చేశారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం 'సువిధ' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నామినేషన్ పత్రాలను నింపే అవకాశం కల్పించారు. అయితే, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసినప్పటికీ, అభ్యర్థి తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారి ముందు స్వయంగా హాజరై సంతకం చేసి, ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇక ప్రధాన పార్టీల అభ్యర్థుల విషయానికొస్తే, బీఆర్ఎస్ తరఫున మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతా గోపీనాథ్ బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేయనున్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తమ అభ్యర్థిని ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. దీంతో జూబ్లీహిల్స్‌లో త్రిముఖ పోటీ తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి

మొదటి పేజి తరువాయి


తీవ్ర నష్టం వాటిల్లిందని, దీనికి ఆ దేశమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్‌పాయిగుడీ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, సహాయక చర్యలను సమీక్షించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. వరద బాధితులకు అవసరమైన అన్ని సహాయక, పునరావాస కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా చూసుకుంటోందని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని ఆమె ఆరోపించారు. భారత్, భూటాన్ మధ్య ఒక ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్‌ను కూడా భాగస్వామిని చేయాలని తాము చాలా కాలంగా కోరుతున్నామని గుర్తుచేశారు. తమ ఒత్తిడి ఫలితంగానే ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశానికి ఏర్పాట్లు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని తెలిపారు. ఇటీవల డార్జిలింగ్, జల్‌పాయిగుడీ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు 32 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పొరుగున ఉన్న నేపాల్, భూటాన్‌లలోనూ భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

## తేజస్విపై పోటీపై సస్పెన్స్..
## తన పేరు లేకుండానే రెండో జాబితా విడుదల చేసిన పీకే

మొదటి పేజి తరువాయి

గతంలో ప్రకటించిన ఆయన, తన జన్ సురాజ్ పార్టీ తరఫున ఈరోజు విడుదల చేసిన రెండో జాబితాలో కూడా తన పేరును చేర్చలేదు. ఇది రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు తావిస్తోంది. జన్ సురాజ్ పార్టీ ఈరోజు 65 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో 20 రిజర్వ్‌డ్ స్థానాలకు (19 ఎస్సీ, 1 ఎస్టీ), 45 జనరల్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని వర్గాలకు అవకాశం కల్పించినట్లు పార్టీ వెల్లడించింది. ఈ జాబితాలో అత్యంత వెనుకబడిన తరగతుల (%జుదీజ%) నుంచి 14 మంది, ఇతర వెనుకబడిన తరగతుల (%దీజ%) నుంచి 10 మంది, రిజర్వ్‌డ్ వర్గాల నుంచి 11 మంది, మైనారిటీల నుంచి 14 మందికి చోటు కల్పించారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న హర్నాట్ స్థానం నుంచి కమలేశ్ పాశ్వాన్ అనే ఎస్సీ అభ్యర్థిని బరిలోకి దింపడం గమనార్హం. ఈ సందర్భంగా పీకే మాట్లాడుతూ.. రెండో జాబితాతో కలిపి ఇప్పటివరకు మొత్తం 116 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. "తొలి జాబితాలో 51 మందిని, ఇప్పుడు 65 మందిని ప్రకటించాం. మిగిలిన స్థానాలకు త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థుల్లో 31 మంది అత్యంత బలహీన వర్గాలకు, 21 మంది ఓబీసీలకు, 21 మంది ముస్లింలకు చెందిన వారని ఆయన వివరించారు. అక్టోబర్ 9న విడుదల చేసిన 51 మందితో కూడిన తొలి జాబితాలోనే జన్ సురాజ్ పార్టీ పలువురు ప్రముఖులకు చోటు కల్పించింది. మాజీ కేంద్ర మంత్రి ఆర్.సి.పి. సింగ్ కుమార్తె లతా సింగ్, ప్రముఖ సోషలిస్ట్ నేత కర్పూరి ఠాకూర్ మనవరాలు జాగృతి ఠాకూర్, భోజ్‌పురి గాయకుడు రితేష్ పాండే, ప్రముఖ గణిత శాస్త్రవేత్త కె.సి. సిన్హా వంటి వారు మొదటి జాబితాలో ఉన్నారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈసారి ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములతో పాటు ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీ మధ్య త్రిముఖ పోరుగా మారే అవకాశం కనిపిస్తోంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక...
## మొదటి రోజు ఎంత మంది నామినేషన్ వేశారంటే..!




జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగ నున్న ఉప ఎన్నికకు సంబం ధించిన నామినేషన్ల ప్రక్రియ ఉత్సాహంగా మొద లైంది. తొలి రోజే పది మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అయితే, ఆసక్తికరంగా ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులెవరూ మొదటి రోజు తమ నామినేషన్లను సమర్పించకపోవడం గమనార్హం. తొలిరోజు బరిలోకి దిగిన 10 మందిలో ఇద్దరు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి ఉండగా, మిగిలినవారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. తెలంగాణ పునర్నిర్మాణ సమితి తరఫున పూస శ్రీనివాస్, నవతరం పార్టీ అభ్యర్థిగా అర్వపల్లి శ్రీనివాసరావు తమ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇక స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్రశేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్ తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిసిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం చిన్న పార్టీలు, స్వతంత్రుల హడావుడితో మొదలైన నామినేషన్ల ప్రక్రియ, రానున్న రోజుల్లో మరింత వేడెక్కనుంది.

# ప్రజావాణికి 56 ఫిర్యాదులు

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్,ట్రైనీ కలెక్టర్ హార్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడున జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

క్రీడాకారులతో నేను రాజకీయం చేయను

క్రీడాకారులారా నేను మీకు ఉన్నాను.

అన్ని వర్గాలు స్వేచ్ఛగా క్రీడలు ఆడుకోవచ్చు

“ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్” కప్ అందజేత

ఫరూక్ నగర్ అడ్డు జట్టుదే గెలుపు

రూ .1 లక్ష రూపాయల నగదు విజేతలకు అందజేత

రన్నరప్ జట్టుకు రూ.50వేల నగదు పురస్కారం





**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడాకారులు పార్టీలు, కులమతాలు, ఇతర వర్గాలు అనే ధ్యాస లేకుండా కేవలం ఒక జట్టు సభ్యులమే అని భావించి స్వేచ్ఛగా క్రీడలు ఆడుకోవాలని దీనికి క్రీడాకారులకు తన వంతు అన్ని సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. విజయదశమి వారోత్సవాలను పురస్కరించుకొని “ఎమ్మెల్యే శంకరన్న క్రికెట్ టోర్నమెంట్” కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు పెద్ద ఎత్తున నగదు పురస్కారంతోపాటు ట్రోఫీలను అందజేశారు. ముఖ్యంగా టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేకంగా నగదు బహుమతితో పాటు మెడల్స్ అందజేశారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన అడ్డు క్రికెట్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలవడంతో వారి జట్టు సభ్యులకు మెడల్స్ తో పాటు క్రికెట్ భారీ ట్రోఫీని అదేవిధంగా ఒక లక్ష రూపాయలు నగదును అందజేశారు. అదేవిధంగా రన్నర్ ఆఫ్ టీం కోసం 50 వేల నగదు మరో ట్రోఫీని మెడల్స్ ను క్రీడాకారులకు స్వయంగా అందజేశారు. స్పెక్ట్రా వెంచర్ అధినేత జగన్మోహన్ రెడ్డి సమర్పించిన ఈ క్రీడలకు ఆయన పేరిట ట్రోఫీలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. తన దృష్టిలో క్రీడలు ఎంతో గొప్ప వని అన్నారు. 64 కళలలో క్రీడలు కూడా ఒకటని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి తమ ప్రతిభను కనబరిచితే జాతీయస్థాయిలో వచ్చేందుకు పూర్తి సహకారం ఇక్కడ లభిస్తుందని అన్నారు. మూడు కోట్ల రూపాయలతో క్రీడలకు వనరులను నిర్మిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని ప్రపంచస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చే విధంగా స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకే గుర్తింపు ఉంటుందని పైరవీలు చేసుకునే క్రీడాకారులకు గుర్తింపు ఉండదని అన్నారు. గత పాలకులు క్రీడలను విచ్చినం చేశారని విమర్శించారు. పార్టీలను విభజించి వర్గాలను విభేదించి క్రీడలు కొందరు స్వార్థంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్నికల సీజన్లు వస్తే వాటిని అనుసరించి ఓట్ల కోసం గ్రామీణ క్రీడాకారులను చేరదీసి టోర్నమెంటులు పెట్టారని గుర్తు చేశారు. తనకు అలాంటివి నచ్చవని అన్నారు. నిస్వార్థంగా క్రీడలు నిర్వహించాలని కోట్ల స్వార్థం కోసం క్రీడలను వాడుకోవద్దని అన్నారు. తను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం క్రీడలకు పెద్ద ఎత్తున సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి వారికి మెడల్స్ అందజేశారు.

**నాది నేషనల్ ఫ్రంట్ టీం.**

నేను కూడా క్రికెట్ టీంను ఏర్పాటు చేస్తా నేషనల్ ఫ్రంట్ నా టీం నామకరణం అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యక్రమంలో నవ్వులు పూయించారు. క్రీడలపై తనకు ఎంతో ఆసక్తి ఉందని ఈ మధ్యకాలంలో హైదరాబాద్ క్రీడాకారుడు తిలక్ పాకిస్తాన్ పై ఆడిన తీరు చూసి ఆశ్చర్యం చెందానని అన్నారు. ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ చూస్తూ పడుకున్నాను అని, ఒక్కసారిగా అతడు బ్యాటింగ్ చూసి లేచి కూర్చున్నానని ఆట అలా ఆడాలంటూ అభినందించారు. ఫరూక్ నగర్ టీం సభ్యులను చూస్తుంటే తనకు ముచ్చట వేస్తుందని తాను కూడా ఒక టీం తయారుచేసుకొని మీతో క్రికెట్ ఆడదానని ఎమ్మెల్యే శంకర్ వారికి మాట ఇచ్చారు. తన టీం లో మీడియా మిత్రులు కూడా ఉంటారంటూ సభలో నవ్వులు పూజించారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, అగ్గనూర్ బస్వం, పురుషోత్తం రెడ్డి, రవికుమార్, ఖాజు, లింగారెడ్డిగూడెం అశోక్, కంప్యూటర్ వరల్డ్ కృష్ణ, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల చొరవతో 24 గంటల్లోనే సొంత ఇంటికి చేరిన మానసిక వికలాంగుడు

పోలీసుల సమక్షంలో కుటుంబీకులకు అప్పగింత.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జర్నలిస్టుల చొరవతో 24 గంటలలో మానసిక వికలాంగుడు పూసల నరేందర్ కుటుంబానికి చేరుకున్నడు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం విలేకరులు హనుమంతు సుదర్శన్, మ్యాడం గోవర్ధన్ ల చొరవతో పూసల నరేందర్ కి విముక్తి కలిగింది. సంవత్సర కాలం నుండి మతిస్థిమితం కోల్పోయి ఆశ్రమంలో ఉంటున్న వ్యక్తిని పోలీసుల ఆధ్వర్యంలో మానవ సేవ ఆశ్రమం వారు కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. జగిత్యాల జిల్లా జగ్గసాగర్ నుండి పని కోసం వచ్చిన పూసల నరేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మతిస్థిమితం కోల్పోయి మంచాల మండలం ఆగపల్లి గ్రామంలోని ఒక అనాథాశ్రమంలో ఉంటున్నాడు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు బోడుప్పల్ పోలీస్ స్టేషన్ లో 24 జనవరి 2025న ఫిర్యాదు కూడా చేశారు. ఆదివారం రోజు ఆశ్రమాన్ని సందర్శించడానికి వచ్చిన విలేకరులు ఆశ్రమంలో ఉన్న నరేందర్ ను ఎక్కడి నుంచి వచ్చావని ప్రశ్నించగా అతడు చెప్పిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లాలోని జగ్గసాగర్ ప్రాంతవారికి, గ్రామ పెద్దలకు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో సోమవారం ఉదయం నరేందర్ భార్య శ్రీలత, బావమరిది అనిల్ కుమార్ లు వచ్చి నరేందర్ ను స్వగ్రామానికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యుల సంతోషానికి అవధులు లేవని ఆనందభాష్పాలతో తెలిపారు.

# ప్రజావాణికి 48 ఫిర్యాదులు



గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్ధ్యం పై శ్రద్ధ పెట్టాలని అధికారులకు సూచించిన కలెక్టర్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-%15, ఇతర శాఖలు%-%33, మొత్తం 48 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేకుండా రైతులందరికి ఎరువులు అందేలా చూడాలని, పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్టేజ్ వారీగా పేమెంట్ అయ్యేలా చూడాలని, స్థానిక ఎన్నికల కోడ్ కు ముందు వచ్చిన లిస్ట్ ప్రకారం ఇండ్ల గ్రౌండింగ్ చేయాలని పిడి హౌసింగ్ అధికారికి సూచించారు. గ్రామ, మున్సిపల్ స్థాయిలో పరిశుద్ధ్యం పై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను ముందు ఉంచేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ప్రతి వారం సంబంధిత అధికారులతో ప్రభుత్వ పథకాల అమలు పై, చేపట్టిన చర్యల పై కింది స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లేదా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని తెలిపారు. నెలకు ఒకసారి ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పల్స్ పోలియో చుక్కలను ఏ ఒక్కరినీ వదలకుండా ఇంటింటికి వెళ్ళి వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయాలి

సర్పంచులకు ఒకన్యాయం ఎమ్మెల్యే లకు ఒక న్యాయమా

స్థానిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ జీవోను అమలు చేయాలి

బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైతర నరసింహా రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** స్థానిక ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేయాలని బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైతర నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎలక్షన్లో పోటీచేసే వారికి రాష్ట్ర ప్రభుత్వం దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది.ఇద్దరు పిల్లలు ఆపై ఉన్నవారికి పోటీ చేసే అవకాశం లేకుండా చెయ్యడం ఏంటని కామేట్ లు అంటున్నారు.అదే ముగ్గురు పిల్లల నిబంధన ఎమ్మెల్యేలకు,ఎంపీలకు, ఎమ్మెల్సీలకు ఎందుకు వర్తింప చేయడం లేదు. ఎవరైతే ముగ్గురు పిల్లలు ఆపైన ఉన్నవారు ఉన్నారో వారిని వెంబడే రాష్ట్ర ప్రభుత్వం తొలగించి ఎలక్షన్స్ జరపాలి.లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేసి నట్టుగా,తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కూడా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేసి ఎన్నికలు నిర్వహించాలనీ పేర్కొన్నారు, చదువుకున్న వారు సర్పంచిగా ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి,కానీ చదువు రాని వాళ్ళు సర్పంచ్ గా గెలిచి ఏవిదంగా గ్రామా అభివృద్ధికి పాటు పడతారో తెలపాలి అని అన్నారు. సర్పంచ్ అంటే గ్రామ ప్రతమా పౌరుడు అతనికి ఎలాంటి చదువు లేకున్నా నేడు సర్పంచ్ అవుతున్నారు.స్వాతంత్ర్య వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న, ఆనాటి ప్రభుత్వాలు చేసిన తప్పులే నేడు ప్రజాప్రభుత్వం చేస్తుంది. ఇప్పటికైనా పునరాలోచించాలి. కనీసం విద్యా అర్హతను పదవోతరగతి ఉంచాలి. గ్రామంలో చదువు రాని వాళ్ళు సర్పంచ్లు అవుతున్నారు, డిగ్రీలు, పీజీలు చేసినవారు మాత్రం వారి చుట్టూ తిరుగుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం ఆలోచి స్థానిక ఎన్నికలకు ముగ్గురు పిల్లల నిబంధనను, సర్పంచ్ కి కనీసం పదవ తరగతి విద్యా అర్హతను అమలు చేయాలని ఆయన అన్నారు.

# ప్రజావాణికి 88 ఫిర్యాదులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు డీఆర్డీఓ సాయాగౌడ్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్ష పదవి కోసం అభిప్రాయ సేకరణ

2025 అక్టోబర్ 13 నుండి 19 అక్టోబర్ వరకు జిల్లాలోనే ఉంటాను

ఈ నెల 16 వరకు జిల్లా అధ్యక్ష పదవి భర్తీ

జెండా, దండా కార్యక్రమం ఉధృతం

ఏఐసిసి అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి కోసం అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఏఐసిసి అబ్జర్వర్ సూరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. జెండా, దండా కార్యక్రమాన్ని ఉధృతం చేయనున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల సత్యభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవిని ఆశించే ఆశావాహుల దరఖాస్తులను స్వీకరించనున్నామని ఆయన తెలిపారు. 2025 అక్టోబర్ 13 వరకు జిల్లా అధ్యక్షున్ని ప్రకటించనున్నామని ఆయన స్పష్టం చేసారు. 2025 అక్టోబర్ 13 నుండి ఈ నెల 19 వరకు జిల్లాలోనే ఉంటానని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఇండ్లకు వెళ్ళి పార్టీ పురోభివృద్ధికి అవసరమగు సలహాలు సూచనలు తీసుకుంటామని అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తల నుండి జిల్లా స్థాయి కార్యకర్తలను సమన్వయ పరుస్తూ ముందు వెళ్తామన్నారు. జెండా, దండా కార్యక్రమాన్ని ఉధృతం చేసేందుకు కార్యకర్తలను చైతన్యం చేస్తామని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నేతలు, జిల్లా ఎమ్మెల్యేలు పరిగి రామ్మోహన్ రెడ్డి, తాండూరు మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుండా మల్లేష్ ఐదవ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయం లో అమరజీవి గుండా మల్లేష్ ఐదవ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవిత కాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతోనే గడిసింది.ప్రజా సమస్యల పరిష్కారం కోసం,సింగరేణి కార్మికుల హక్కులకోసం జరిగిన ఉద్యమాలకు పెద్దన్న పాత్ర వహించారు గుండా మల్లేష్.పీపుల్స్ వార్ - మావోయిస్ట్ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తే బూటకపు ఎన్కౌంటర్ లకు వ్యతిరేకంగా పోరాడారు.తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రం ను ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ లో పేదప్రజల సమస్యలపై నిలదీసేవారు.నిజాయితీకి మారు పేరు గుండా మల్లేష్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కాదండీ సాంబయ్య, మిట్ట పెల్లి పౌలు, సీపీఐ నాయకులుఎగుడ మొండి, తోకల రాజన్న, గుడిసెల గురవయ్య, బోయపోతుల కొమురయ్య, మద్దెల శంకర్, పోలవేని చందర్, కుర్మా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ నిరసనగా సంతకాల ప్రచారం







**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్లో సోమవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఓటు చోరీ వ్యతిరేక సంతకాల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించరు అనంతరంకిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఓటు హక్కు పవిత్రమైనదని, దానిని దొంగిలించే ప్రయత్నాలు ప్రజల ఆగ్రహానికి గురవుతాయని హెచ్చరించారు.తదుపరి సంతకాల సేకరణ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయుకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, కావలి గణేష్, నవీన్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులోమాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గణపురం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు,అభిప్రాయాలకు న్యాయం చేయాలని,పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గణపురం మండలం బుద్ధారం చెందిన ఆయన గ్రామస్థాయి నుండే ప్రజలకు సేవ చేస్తూ 2006లో బుద్ధారం గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. అనంతరం తన సేవలు మండల ప్రజలు గుర్తించి మండల వైస్ ఎంపీపీ గా అవకాశం కల్పించారు.ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులు చేసిన. పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిల్చానని ఆయన అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లి లో నిర్వహించినపాదయాత్రలోపాల్గొన్నానని తెలిపారు.ఈ విధంగా పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు.జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య పరంగా పరిశీలించి తగిన మద్దతును ఇవ్వాలని అశోక్ కోరారు.

## దళితుడైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

సీజేఐ పైన దాడి చేయడానికి ప్రయత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి

జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు వికారాబాద్ జిల్లా





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సీజేఐ గవాయి ఒంటరివాడు కాదని అతనికి వెనుక దళితులు పీడిత వర్గాల శక్తులు బలంగా ఉన్నాయని గుర్తించుకోవాల్సిందిగా ధర్మం ముసుగులో అధర్మాలు చేస్తున్న రాజ్యాంగ చట్ట వ్యతిరేక శక్తుల దాడులను తిప్పి కొట్టాలి. దళితుడైన బిఆర్ గవాయి దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టుకు చీఫ్ జస్టిస్ కావడం జీర్ణించుకోలేని ఈ దేశంలో ఉన్న అధర్మవాదులు వాదులకు కంటగింపు అయిందని ఎమ్మార్పీఎస్ గుర్తుచేస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం అత్యంత పెద్ద న్యాయ వ్యవస్థ అయినటువంటి సుప్రీంకోర్టు దానికి ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న బియర్గవై పైన దాడి చేయడం ముమ్మాటికి దేశద్రోహమే అనీఆనంద్ మాదిగ అన్నారు.ప్రజాస్వామ్యం అంటే గిట్టని వాళ్లు రాజ్యాంగాన్ని గౌరవించని వాళ్ళు ఈ దేశ న్యాయవ్యవస్థను అంగీకరించని వాళ్ళు ఇలాంటి దుశ్చర్యలకు పాలు పాల్పడుతున్నట్లు మనకు రుజువు అవుతుందని మండిపడ్డారు. ఈ దేశ పాలకవర్గాలకు నిజంగా ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగం పైన న్యాయ వ్యవస్థ పైన గౌరవం చిత్తశుద్ధి ఉంటే ఆ బూటు విసిరిన న్యాయవాదిపై దేశద్రోహం కేసు పెట్టి శిక్షించాల్సిందిగా మా పీడిత వర్గాల నుంచి, ప్రజాస్వామ్యవాదులుగా రాజ్యాంగాన్ని గౌరవించేవారుగా న్యాయవ్యవస్థలపై నమ్మకం ఉన్న పౌరులుగా ఈ దేశభక్తులమైన మేము డిమాండ్ చేస్తున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఎం ఆర్ పి ఎస్, ఎం.ఎస్.పి, అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు తో ధర్నా కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంజి మాదిగ, సీనియర్ నాయకులు భరత్ కుమార్, మహిళా నాయకురాలు పుష్పరాని, సిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు, మంజుల, పద్మమ్మ సునీత, వివిధ మండలాల ఇన్చార్జులు అధ్యక్షులు శ్రీశైలం బంట్వారమ్, యాలాల్ సూర్య ప్రకాష్, పూడూర్- యేసు, పరిగి- రవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణకే సంఘటన్ సృజన్ అభియాన్

డిసిసి ఎంపికలో అన్నవర్గాలవారికి అవకాశం

ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని అట్టడుగు భాగం నుండి పునరుద్ధరించాలనీ నిర్ణయించిందని, ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నామని ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాలుగు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని పార్టీ పునరుద్ధరణ సంవత్సరంగా ప్రకటించిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నిర్ణయంలో భాగంగా, కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) రాష్ట్రవ్యాప్తంగా సంఘటన్ సృజన్ అభియాన్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన చెప్పారు. దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీ పునాదిని పునాది నుండి పునర్నిర్మించడానికి ఒక సాహసోపేతమైన ప్రయత్నాన్ని సూచిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా యువత, మహిళలు, గిరిజనులు, అణగారిన వర్గాల గొంతుకగా మారడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని అన్నారు. గల్లి నుండి ఢిల్లీ పార్లమెంటు వరకు, కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుందని చెప్పారు. పార్టీ సిద్ధాంతం కులం, మతం లేదా ధనం తరగతితో సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గ, తాలూకా, మునిసిపాలిటీ, మునిసిపల్ వార్డులను సందర్శించి, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి, కొత్త స్థానిక నాయకులను నియమిస్తారని తెలిపారు. ఇందులో యువకులు, విద్యావంతులు, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, 55 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న నాయకులకు ప్రాధాన్యత ఇవ్వడానికి, కొత్త ముఖాలకు అవకాశం కల్పించడానికే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పరిశీలకుల పర్యటన తర్వాత, నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయని అన్నారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమ్మిళిత పాలన పట్ల కాంగ్రెస్ నిబద్ధతతో కట్టుబడి ఉందని అన్నారు. "కాంగ్రెస్ అందరికీ చెందుతుంది, మా భావజాలాన్ని పంచుకునే వారు ముందుకు వచ్చి ఈ ఉద్యమంలో భాగం కావాలని తాము స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ సట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, కాసుల బాలరాజ్, ఏనుగు రవీందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, చంద్రకాంత్ రెడ్డి, జిల్లాలోని పలు మండలాధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వాకదారి పేట గ్రామం లో వైఎస్ఆర్సిపి నుంచి పలువురు నేతలు యనమల సమక్షంలో టిడిపిలో పలువురు చేరిక...





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం వాకదారిపేట కూడ వన్ సైడ్ అయింది. స్థానిక ఎన్నికల్లో నూరు శాతం ఫలితాల సాధనపై గురిపెట్టిన తెలుగు దేశం పార్టీ ఆకర్ష్ భలే వర్కవుట్ అవుతుంది. వైకాపా ఆశలుడిగిన ఆపార్టీ నాయక గణం సామూహికంగా తెలుగు దేశం పార్టీలో చేరుతుండటంతో వైసీపీ నాయకత్వాన్ని కలవరపెడుతుంది. టీడీపీలో వరస చేరికలతో గ్రామస్థాయిలో వైసీపీ పునాదులు కుప్పకూలుతున్నాయి. వివక్షత లేని యనమల రాజకీయం, దివ్యమ్మ దివ్యమైన సుపరిపాలనకు ఆకర్షితులవుతున్న వైకాపా నాయకగణం పెట్టేబేడా సర్ధుకుని తెలుగు దేశం పార్టీలో చేరుతున్నారు. తొండంగి మండలంలో వైసీపీ ఇప్పుటికే చాప చుట్టేసింది. మేము సైతం అంటూ అక్కడక్కడా కనిపిస్తున్న వైసీపీ శ్రేణులు రేపో మాపో పార్టీని వీడి టీడీపీలో చేరుతారని సమాచారం. ఇవాళ చేరికలతో వాకదారిపేట కూడ వన్ సైడ్ అయింది. ఆగ్రామ సీనియర్ నేతలు పేకేటి దార కొండ, పేకేటి యతిమాని పేకేటి రాజేష్, పేకేటి సత్యనారాయణ, పేకేటి సూరిబాబు, బద్ధి కొండబాబు ఆధ్వర్యంలో 200 మందికి పైగా వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరారు. తేటగుంట క్యాంప్ కార్యాలయంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరందరికీ సీనియర్ నేత యనమల రాజేష్ పసుపు కండువాలు కప్పి తెలుగు దేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ అందరి లక్ష్యం నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో ముత్యాల పోచమ్మ విగ్రహ పున:ప్రతిష్ఠ మహోత్సవం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** సోమవారం పెద్ద శంకరంపేట కేంద్రంలో శ్రీ ముత్యాల పోచమ్మ విగ్రహా పున: ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు వేదమంత్రోచరణల మధ్య గోపూజ వరుణయాత్ర, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవచనం, మాతృక ,అఖండ దీపారాధన ,నవగ్రహ, చతుష్టి యోగిని, వాస్తు క్షేత్రపాలక, సర్వతోభద్ర మండపా దేవత పూజలు, అవాహిక మండప దేవత హెూమాలు, అమ్మవారి విగ్రహానికి జలాది వాసం తదితర కార్యక్రమాలను వేద పండితులు మహేష్ శర్మ బృందం నిర్వాహకులు కొడగంటి ప్రసాద్ గౌడ్ దంపతులు చే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.. మంగళవారం చండీ హెూమం బుధవారం యంత్ర విగ్రహ ప్రతిష్ట ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు తో పాటు అన్నదానం నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు.

## పుస్తక ఆవిష్కరణకు జడ్జిని ఆహ్వానించిన రామకోటి సంస్థ

నేడు శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాన్ని ఆవిష్కరించునున్న జడ్జి స్వాతి గౌడ్




**అక్షర విజేత గజ్వేల్ :** భద్రాచల దేవస్థానం అందించిన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రోజు సరస్వతీ శిశు మందిర్ లో గజ్వేల్ జడ్జి స్వాతి గౌడ్ చేతుల మీదగా ఆవిష్కరణ ఉంటుందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. అనంతరం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రామకోటి లిఖిత భక్తులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు పాల్గొన్నారు.

## నివాస గృహాల మధ్య మద్యం దుకాణం

మందుబాబుల అల్లరి బైక్ ల పార్కింగ్ ల వల్ల మహిళలకు ఇబ్బందులు

ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు





**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండిపట్టణంలోని ఆరో వార్డు పరిధిలోని మద్యం దుకాణం వల్ల చుట్టుపక్క నా గల గృహాల మహిళలకు కలుగుతున్న ఇబ్బందులను గూర్చి సోమవారం ప్రజావాణిలో ఆరో వార్డు ప్రజలు ఫిర్యాదు చేశారు తమకు మద్యం దుకాణం వల్ల నడవడానికివీలు లేకుండా మందుబాబులు బైకులను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తూ పర్మిట్ రూములో ఉండే అల్లర్ల వల్ల పక్కనే ఉన్న గ్రంథాలయం వచ్చే పాఠకులకు ఇబ్బందులు కలుగుతున్నాయని విన్నవించుకున్నారు ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న వైన్స్ షాపు ఈ నివాస గృహాల మధ్య నుండి తరలించాలని మళ్లీ నూతనంగా ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని వేడుకున్నారు

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు ఉన్నారు.

## వ్యవసాయంలో మరో విప్లవానికి నాంది డ్రోన్స్





**అక్షర విజేత మైలవరం విజయవాడ రూరల్ ప్రతినిధి :** రెడ్డిగూడెం మండలంలోని రెడ్డికుంట గ్రామంలో వ్యవసాయ డ్రోన్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్,మాట్లాడుతూ..వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి.వ్యవసాయంలో మరో విప్లవానికి నాంది ఈ డ్రోన్స్.ట్రాక్టర్లు నడవని తడి భూముల్లో కూడా పనిచేయటం డ్రోన్స్ ప్రత్యేకత.డ్రోన్స్ తో పంటపై ఖచ్చితమైన స్ప్రేయింగ్ వల్ల తెగులు, చీడపీడలు నియంత్రణ సాధ్యం.భూములలో క్షేత్ర విశ్లేషణ, పొలాల స్థానాన్ని ఖచ్చితంగా గుర్తించవచ్చు.సమర్థవంతమైన పంట పర్యవేక్షణతో ఎదుగుతున్న మొక్కల ఆరోగ్యాన్ని నిశితంగా పరిశీలించవచ్చు.విత్తనాలు విత్తడం, రసాయన ఎరువులు చల్లింపులో సమయం, ఖర్చు, శ్రమ ఆదా అవుతుంది.రైతుల శ్రమకు సాంకేతికత తోడవ్వాలి.వ్యవసాయ యాంత్రీకరణకు ఆద్యుడు సీఎం చంద్రబాబు.ఇటువంటి డ్రోన్స్ సాంకేతిక పరిజ్ఞానం సామాన్య రైతులకు కూడా చేరువలో ఉండాలి.ఖర్చులు తగ్గి చిన్న, మధ్య తరహా రైతుల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి.రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రైతుల సంక్షేమం, ప్రయోజనాల దిశగా కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది.అని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎన్నికైన గౌడ సంఘ కమిటీ కీ సన్మానం చేసిన కాంగ్రెస్ యవజన నాయకులు విద్యాసాగర్



**అక్షర విజేత, చొప్పదండి :** భూపాలపట్నం గ్రామం లో నూతనంగా ఏర్పడిన గౌడ సంఘము అధ్యక్షులు కొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు రంగు వెంకటేష్ కమిటీ సభ్యులు మునిగాల శ్రీనివాస్, మునిగాల నారాయణ,మునిగాల అంజయ్య, పులి నారాయణ,ఆకుల భూమయ్య,మునిగాల శ్రీనివాస్,బత్తిని ప్రభాకర్,మునిగాల అంజయ్యకీ కాంగ్రెస్ యువజన నాయకులు విద్యాసాగర్ శాలువా లతో సన్మానం చేసారు ఈ కార్యక్రమం లో మునిగాల తిరుపతన్న మునిగాల శ్రీనన్న పూదరి సత్తయ్య మానుపాటి తిరుపతి మునిగాల రవీందర్ రంగు రవి మునిగాల నర్సయ్య మునిగాల అంజయ్య మునిగిల నారాయణ మునిగాల లచ్చయ్య పాల్గొన్నారు సంఘము అధ్యక్షులకు ఉపాధ్యక్షుల కు కమిటీ సభ్యులకు అందరికీ శుభాకాంక్షల తెలిపారు

## రెండు ప్రధాన రోడ్లకు 7 కోట్లల 25 లక్షల రూపాయలు మంజూరు....

ప్రభుత్వ విప్ దివ్య



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో రోడ్లకు మహార్ధశ పడుతుంది. ఇప్పటికే ఎన్ ఆర్జీఎస్ నిధులతో పల్లెల్లో సిమ్మెంట్ రోడ్లు నిర్మాణాలు జరిగాయి. ఇక జాతీయ రహదారితో ప్రధాన రోడ్లను అనుసంధానం చేయాలని సంకల్పించిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఆర్.అండ్ బీ రోడ్లకు నిధుల వర్షం కురిపించారు.రెండు ప్రధాన రోడ్లకు 7కోట్ల 25 లక్షలు మంజూరైయ్యాయని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తెలిపారు.తుని నుంచి ఎన్.సూరవరం,కొట్టాం,కేఈ చిన్నయ్య పాలెం మీదుగా కత్తిపూడి వెళ్ళే రోడ్డుకు 3కోట్ల 50 లక్షలు, ఎర్రకోనేరు నుంచి వేమవరం వెళ్ళే రహదారికి 3కోట్ల 75 లక్షలు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు.గ్రామీణ రహదారులను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసి మెరుగైన రవాణా వ్యవస్థను ఆవిష్కరిస్తామని ఆమె తెలిపారు.

## బీసీ బిల్లు అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రశ్నలు

### నవీన్ యాదవ్ మాసాయిపేట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి



**అక్షర విజేత మాసాయిపేట్ :** కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా బీసీ బిల్లు పట్ల చిత్తశుద్ధి ఉంటే,వెంటనే బీసీ లకు న్యాయం చేయాలి. ముఖ్యమంత్రి ఎప్పుడో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు.కానీ అదే ముఖ్యమంత్రి ఇప్పుడు తమ ఓ సి నాయకులతో కలిసి ఆ బిల్లును కోర్టులో నిలిపివేయించడం ఏమిటి? ఇది స్పష్టంగా బీసీ లపై ద్రోహం చేయడమే.కాంగ్రెస్ పార్టీ లో ఉన్న బీసీ నాయకులు కూడా ఇక మౌనంగా ఉండకూడదు. మీకు నిజంగా బీసీ ల పట్ల నిబద్ధత ఉంటే,ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి బిల్లు అమలుచేయాలని కోరుతున్నాము.లేకపోతే, మీరు ఆ పార్టీని విడిచి బయటకు వచ్చి బీసీ లకు న్యాయం చేసే పోరాటంలో భాగస్వాములవ్వాలని నవీన్ యాదవ్ కోరారు.

## హాఫీజ్-ఎ-కురాన్ సయ్యద్ ఆసిఫ్ కి ఘన సన్మానం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ పరిధిలోని అస్మత్ పెట్ ముస్లిం బస్తీ మదర్సాలో విశేషమైన ధార్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కూకట్పల్లి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్ కుమారుడు సయ్యద్ ఆసిఫ్ హాఫీజ్-ఎ-కురాన్ పూర్తిచేసిన సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులందరికీ భోజన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువనాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ హాజరయ్యారు. అతిథులు సయ్యద్ ఆసిఫ్ ని శాలువాతో సన్మానించి, గుల్ ఖుషీ కార్యక్రమం నిర్వహించి, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మతపరమైన విద్యతోపాటు మానవతా విలువలు పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి అవసరమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఐక్యతగా ఉండి యువత విద్యలో ముందంజ వెయ్యాలని యువనాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్సా మత పెద్దలు, తోటి విద్యార్థులు ప్రార్థనలు చేసి సయ్యద్ ఆసిఫ్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మేడ్చల్ మల్కాజిగిరి మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్ భాయ్, మక్కల నర్సింగ్ రావు, ఖదీర్ భాయ్, ఇలియాజ్, ఇమ్రాన్ భాయ్, బుర్రి యాదగిరి, మిరాజ్ భాయ్, మల్లేష్ యాదవ్, కుమ్మరి దేవేందర్, రాజు గౌడ్, శ్యామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ జన్మదిన వేడుకలో మాజీ చైర్మన్‌లు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర మాజీ అసెంబ్లీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచార్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అతిథులు మధుసూదనాచార్యకి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, కేక్ కట్టింగ్ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా టీ.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర నిర్మాణం వరకు మధుసూదనాచార్య సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరిపారు.

## కాంగ్రెస్ అధ్యక్ష పదవికి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి దరఖాస్తు




**అక్షర విజేత, చొప్పదండి :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి చొప్పదండి మండలానికి చెందిన డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పని చేశానని పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అన్ని విధాలుగా ముందున్నానని అధ్యక్ష పదవి కట్టబెడితే రాబోవు రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు .

## పాల వ్యాను ఢీకొని యువకుడి మృతి






**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి మండలం ఆర్నాకొండ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం సమీపంలో కరీంనగర్ నుండి లక్షెట్టి పేట వెళ్తున్న పాల వ్యాన్ అర్నకొండ నుండి కరీంనగర్ వెళ్తున్న బైక్ ని ఎదురుగా ఢీకొట్టగా సుల్తానాబాద్ మండలం పుసాల గ్రామానికి చెందిన మెరుగు సాయికిరణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ వెనకాల కూర్చున్న జడల మహేష్ కి గాయాలు అయినవి. మృతుడి తండ్రి మెరుగు శంకరయ్య పిర్యాదు మేరకు డీసీఎం వ్యాన్ డ్రైవర్ ముదేళ్ల రాజు పై కేస్ నమోదు చేసామని పట్టణ ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు ప్రమాదానికి కారణమైన పాల వ్యాన్ డీసీఎం వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించామనితెలిపారు

## ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ల నియామకాల్లో అక్రమాలపై చర్య తీసుకోండి

### జిల్లా కలెక్టర్ కు బాధితురాలి వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ల నియామకాల్లో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని కొందరు అవినీతిపరులవల్లే అర్హులైన వారికి అన్యాయం జరుగుతోందని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రీ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ల నియామకాల్లో తనకు జరిగిన అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తానా కలన్ గ్రామానికి చెందిన ఇంగోలి శిరీష కలెక్టరేట్ ప్రాంగణంలో విలేకరులవద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తనకు జరుగుతున్న అన్యాయాన్ని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చానని తెలిపారు. బాధితురాలి కథనం మేరకు తానాకాలన్ గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నానని, అందుకు అన్ని అర్హతలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి వెళ్ళాకే మొదటి విడత ప్రకటించారని , ఆ జాబితాలో తన పేరు అన్ని అర్హతలు ఉన్నాయని ఇంగోలి శిరీష తెలిపారు. అయితే విద్యాశాఖ రెండో జాబితా ప్రకటించాక ఆ జాబితాలో తన పేరు లేకపోవడంతో మనస్థాపానికి గురై ఎడపల్లి ఎంఈఓ ను కలవగా, ఇదంతా తనకేమీ తెలియదని మొత్తం జిల్లా విద్యాశాఖ అధికారికి తెలుసని, ఏదైనా ఉంటే ఆయన దగ్గరికి వెళ్లి సంప్రదించవచ్చని చెప్పారని ఆమె వెల్లడించారు. రెండో జాబితాలో తన పేరు లేకపోవడంలో కచ్చితంగా జిల్లా విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారుల అవినీతి వల్లే రెండో జాబితాలో తన పేరును తొలగించి మరొక వ్యక్తి పేరును చేర్చడం జరిగిందని ఈ పూర్తిగా తనకు అన్యాయం జరిగిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. జీవో ప్రకారం ఎక్స్పీరియన్స్ అని అందులో లేదు కానీ ఆ వ్యక్తిని ఎక్స్పీరియన్స్ ఉందని తీసుకున్నామని డిఇఓ చెప్తున్నారని దీనిపై కలెక్టర్ విచారణ జరిపి తనకు వచ్చిన ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని ఆమె వేడుకున్నారు. దీనిపై సత్వర చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**అక్షర విజేత సూర్యాపేట :** ప్రతినిధిజి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎం ఆర్ పి ఎస్ , వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం వద్ద నల్లజెండాలతో నిరసన ప్రదర్శన ధర్నా కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన అనంతరం జేసి షరతులతో కూడిన వినతిపాత్రాన్ని ఇవ్వడం జరిగినదని బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అలాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం అంటే యావత్ భారతదేశ ప్రజానికం పైనే జరిగిందని భావిస్తున్నామన్నారు ఈ యొక్క దాడిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దాడికి పాల్పడిన వ్యక్తితో పాటు ఈ దాడి వెనుక శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరుతూ భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాము ఎఈ కార్యక్రమం లో ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి, ఏపూరి రాజు మాదిగ వి హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరావు, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వద్దేపల్లి కోటేష్, ఇంజమూరి మల్లయ్య, ఎంఎస్పి జిల్లా నాయకులు మారపంగు రామాంజి, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి మాదిగ, ఎస్కే మౌలానా, బైరపంగు విజయ్, బొర్రా సునీల్, రంజిత్ కుమార్, సూర్యాపేట ఎంఆర్పిఎస్ పట్టణ నాయకులు మొండి కత్తి గోపీచంద్, చెరుకుపల్లి చెరుకుపల్లి సతీష్, మొండికత్తి మనోజ్ లు పాల్గొన్నారు

## పారదర్శకంగా నూతన డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది

### సంఘటన్ సృజన్ అభియాన్ కు విస్తృత ప్రచారం కల్పించాలి

### ఏఐసి సి పరిశీలకులు శరత్ రౌత్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకులు శరత్ రౌత్ అన్నారు. ఈ కార్యక్రమానికి మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ మొదట గుజరాత్ లో విజయవంతంగా నిర్వహించిన తరువాత ,మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్, ఝార?ండ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి డిసిసి అధ్యక్షులు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు. ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం, దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం భారతదేశము యొక్క సమైక్యత సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. యువ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం పార్టీలో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలలో తాను పర్యటిస్తానని అందరి అభిప్రాయాలు తెలుసుకుని డిసిసి అధ్యక్షుని ఎంపికలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ, ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల నుండి ఆరుగురు పేర్లు ఏఐసిసికి పంపిస్తామని, వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షునిగా ఏఐసిసి ఎంపిక చేస్తుందని ఆయన తెలిపారు. పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పౌర సమాజం ఎన్జీవోలను కలుస్తానని, ఎవరైనా తమ అభిప్రాయం తెలుపవచ్చని ఆయన అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం ఉత్తమమైన వ్యక్తులను తాను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీ కోసం లాభాపేక్ష లేకుండా పనిచేసే వారిని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఇటు ప్రభుత్వము ఇటు పార్టీ కూడా పటిష్టం అయ్యేవిధంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఏఐసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, ఒబిసి రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

### మంచి మిత్రుని కోల్పోయాం

### టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ







**అక్షర విజేత ఖమ్మం:-** స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్, ఉల్లోజు రమేష్,జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు,ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ జిల్లా పర్యటన విజయవంతం కావాలని

### ఎమ్మిగనూరులో హోమం చేపట్టిన బిజెపి నాయకులు మరియు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజు దేశాయ్





**అక్షర విజేత ఎమ్మిగనూరు :** ఈనెల 16వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా కు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపర్ జిఎస్టి ,సూపర్ సేవింగ్స్ పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరులో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి , నవగ్రహ హోమం మరియు రుద్ర హోమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ హోమం ప్రధాని మోదీ మన జిల్లా పర్యటన విజయవంతం కావాలని దేశంలో జీఎస్టీ తగ్గిన తర్వాత మొట్టమొదటి సభ కారణంగా ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా ఉండాలని వారు చేస్తున్నట్టు చెప్పారు ఈ కార్యక్రమంలో దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి నాయకులు గురురాజ దేశాయ్, జిల్లా కార్యదర్శి 21వ వార్డ్ కౌన్సిలర్, వి జి ఏ దయాసాగర్ బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్ మరియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, బిజెపి సీనియర్ నాయకులు రామన్న గౌడ్, మరియు ముఖ్యమైన కార్యకర్తలు.. శిల్పి భాస్కర్, గాజుల సురేంద్ర, కాసుల రాము, లోకేష్, నరసప్ప, రంగస్వామి, బి ఎన్ ఈరన్న నందవరం మండల నాయకులు శివ, దండు వీరేష్, వడ్డె బజారి, మల్లికార్జున ఆచారి, రవి మరియు కార్యకర్తల పాల్గొన్నారు.

## మహారాష్ట్ర డీసీసీ ప్రెసిడెంట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

### మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు





**అక్షర విజేత మహేశ్వరం :** హైదరాబాద్ గాంధీ భవన్ లో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. మహారాష్ట్ర డీసీసీ ప్రెసిడెంట్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్ కి రావడంతో ఆయనను మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు కలిసి పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.మహారాష్ట్ర డీసీసీ ప్రెసిడెంట్ ని కలవడం చాలా సంతోషంగా ఉందని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం కుమార్,రాజు యాదవ్, పాశం నర్సింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ను అభినందించిన మల్లి బాబు యాదవ్, చిత్తూరు సింహాద్రి యాదవ్





## చిన్న శ్రీశైలం, నవీన్ యాదవులను సన్మానించిన మల్లి బాబు యాదవ్.

**అక్షర విజేత ఖమ్మం:-** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన నవీన్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని వారి స్వ గృహంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. యాదవుల ప్రతినిధిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలవాలని, యాదవులమంతా రాజకీయాలు, పార్టీ లు వర్గాలకుతీతంగా అందుకు సహకరిస్తామని నవీన్ యాదవ్ కు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నవీన్ యాదవ్ తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ ను కూడా కలిశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారి పక్షపాతి అని మరొకసారి రుజువైందని, నిరంతరం సామాజిక సేవలో, నిత్యం ప్రజలతో మమేకమై అన్ని వర్గాలతో ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల తో పాటు ముస్లిం మైనార్టీ వాళ్ళతో కూడా సంబంధాలు కలిగిన నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని హర్షం ప్రకటించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న తరుణంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుకుంతున్నట్లు తెలిపారు. 17 వ తారీఖున జరిగే నామినేషన్ కార్యక్రమం కు ఖమ్మం జిల్లా నుండి యాదవులు భారీఎత్తున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, తుప్పాతి రవి,రాజు యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా మున్సిపాలిటీలో భారీగా అక్రమ నిర్మాణలు- మున్సిపాలిటీ ఖజానాకు భారీగా గండి












## అక్రమ నిర్మాణ కమర్షియల్ షెటర్స్ మరియు షెడ్డుల వల్ల కమర్షియల్ ట్యాక్స్ రూపంలో మున్సిపాలిటీకి భారీ నష్టం..

## మున్సిపల్ అధికారులు ఎంత కఠిన చర్యలు తీసుకున్న ఆగని అక్రమ నిర్మాణాలు..

**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని భారీగా అక్రమ నిర్మాణాలు కమర్షియల్ షెటర్స్ మరియు కమర్షియల్ షెటర్స్ మరియు షెడ్డులు అనుమతులు లేకుండా నిర్మించడం ద్వారా మున్సిపల్ ఖజానాకు భారీగా గండి పడుతుంది. శ్రీరామ్ నగర్ కాలనీ సాకేత్ రోడ్డు లో శ్రీరామ్ నగర్ కమాన్ పక్కకు గ్రౌండ్ రెండు ఫ్లోర్లు షెటర్స్ మరియు మూడో ఫ్లోర్ నిర్మించడం ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ షెటర్స్ నిర్మించడం ద్వారా మున్సిపల్ ఖజానాకు భారీగా గండి పడుతుంది. మరియు భావన ఋషి పద్మశాలి టౌన్షిప్ లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి మున్సిపల్ అధికారులు ఎంత స్పందించిన ఎంత కఠిన చర్యలు తీసుకున్నా గానీ అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు కాబట్టి ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి కానీ ఆగే పరిస్థితులు కనబడట్లేదు. కమర్షియల్ షెడ్లు కూడా విచ్చలవిడిగా నిర్మాణం అవుతున్నాయి. వీటిని చూసి సమీపంలో ప్రజలు అక్రమ నిర్మాణ ఆగడాలకు తగిన కటీన చర్యలు తీసుకొని వీటిని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. గవర్నమెంట్ అయినా మున్సిపల్ అయిన పేదల మీదనే ప్రతాపం కానీ ఇలాంటి వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ద్వారా ప్రజల్లో భయం అనేది పోయి ఏరియా లీడర్ల అండ చూసుకొని విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండా పెంట్ హౌస్ లు విచ్చలవిడిగా కడుతున్నారు. ఇది ఏమిటంటే ప్రశ్నిస్తే లోకల్ లీడర్ల పేర్లు చెప్పుకుంటూ వెళ్తున్నారు. ఈ మధ్యనే పద్మశాలి టౌన్షిప్ లో మున్సిపల్ అధికారులు పంజా విసి మూడు బిల్డింగులు సీజ్ చేయడం జరిగింది. అయినా కూడా ఇలాంటి భయం లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిని అరికట్టాలంటే అందరూ బాధ్యతతో మెలిగాలి అప్పుడే అరికట్టవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని మునిసిపల్ వారు అత్యంత కఠిన నిర్ణయం తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని సమీపంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

# మున్సిపాలిటీ చెప్పినా డోంట్ కేర్






## షాద్ నగర్ లో పట్టపగలే అక్రమ భవన నిర్మాణలు

## నేషనల్ హైవే కు పక్కనే మూడంతస్తుల నిర్మాణం

## అయినా మున్సిపాలిటీకి కనిపించని వైనం

## మొదటి"సారి" నోటీసులు ఇచ్చిన ఆగని భవన నిర్మాణం

## రెండో "సారి" నోటీస్ సేమ్ టూ సేమ్

## బిఆర్ఎస్ హయాంలో అలా.. కాంగ్రెస్ హయాంలో ఇలా.ఇలాగైతే ఎలా

## మున్సిపాలిటీ తీరుపై వెల్లువెత్తుతున్నన్ని విమర్శలు.

**అక్షర విజేత, షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీలో అధికారి సిబ్బంది తీరు విమర్శలకు తావిస్తుంది. పట్టపగలే ఒక రెస్టారెంట్ పక్కన నేషనల్ హైవేకు మూడంతస్తుల భవనాన్ని ఇలాంటి ప్రభుత్వాలు మతి లేకుండా నిర్మిస్తుంటే మున్సిపాలిటీ కమిషనర్ సునీతా రెడ్డి తదితర సిబ్బంది కల్లప్పగించి చూస్తున్నారు. పట్టణంలోని నేషనల్ హైవే 44 బైపాస్ రోడ్డు పక్కన ఉన్న యుమ్మి హెూటల్ అనుకొని మూడు అంతస్తుల భవనం నడికుడ భార్గవి పేరిట నిర్మాణం అవుతుంది. అయితే మున్సిపాలిటీ నుండి ఈ భవనానికి ఎలాంటి అనుమతి లేదు. అసలు నాలా కన్వర్షన్ అయిందా కాలేదా కూడా ఎవరికి తెలియదు. అయినప్పటికీ దర్జాగా పెద్ద ఎత్తున భవన నిర్మాణం అక్రమంగా జరుగుతుంది. మున్సిపాలిటీ దీనిపై విమర్శలు ఆరోపణలు వచ్చినప్పుడు ఓసారి నోటీసు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఆ తర్వాత యధావిధిగా భవన నిర్మాణం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. అదేవిధంగా మళ్లీ ఆరోపణలు తలెత్తాక మున్సిపాలిటీ అధికారులు రెండోసారి నోటీసులు ఇచ్చారు. అయితే ఈసారి కూడా భవన యజమాని ఐ డోంట్ కేర్ అంటూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ దాదాపు భవనాన్ని పూర్తిగా నిర్మిస్తున్నారు. దొంగచాటుగా పట్టపగలు అక్రమ నిర్మాణం జరుగుతుంటే అది కూడా మున్సిపాలిటీ కార్యాలయానికి కూత వేటు దూరంలో జరుగుతుంటే మున్సిపాలిటీ సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అమాయకులు ఎక్కడైనా ఇల్లు కట్టుకున్న ఇంకా ఏదైనా చేసిన వెంటనే వచ్చి బుల్డోజర్లు పెట్టి కూల్చివేతలు చేసే అధికార ఘనం ఇక్కడ నోరు మెదపకపోవడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో షాద్ నగర్ మున్సిపాలిటీలో చైర్మన్ నరేందర్ గా ఉన్నప్పుడు అక్రమ భవనాల నిర్మాణాన్ని కూల్చివేశారు. మెయిన్ రోడ్డు తో పాటు ఇంకా పలు కాలనీలలో కడుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి విజిలెన్స్ అధికారులతో కలిసి అప్పట్లో కూల్చివేతలు నిష్పక్షపాతంగా జరిపారని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మరి ఎందుకు ఈ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమ నిర్మాణాలపై షాద్ నగర్ మున్సిపాలిటీ కేంద్రంలో పెద్ద ఎత్తున కూల్చివేతలు జరిగాయి. మరి ఇప్పుడు పట్టణ నడిబొడున అందరు చూస్తుండగా అక్రమ నిర్మాణం జరుగుతుంటే కేవలం నోటీసులపై నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం బిల్డింగ్ నిర్వాహకులు యధావిధిగా నిర్మాణాన్ని చేపడుతుండడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఒకసారి నోటీసు ఇచ్చాక పనులు నిలిపివేయాలి. అదేవిధంగా అలా నిలపకుండా మళ్లీ పనులు చేపట్టారు. రెండోసారి కూడా నోటీసులు ఇచ్చాక కూడా యధావిధిగా పెద్ద ఎత్తున కార్మికులను పెట్టి బిల్డింగ్ నిర్మాణం కొనసాగుతూనే ఉంది. మున్సిపాలిటీ చెప్పిన డోంట్ కేర్ అంటూ సాగిపోతున్న అక్రమ ఇంటి నిర్మాణం వెనుక ఎవరు ఉన్నారు ఎందుకు ఈ భవన అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోలేకపోతున్నారు అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. నిష్పక్షపాతంగా మున్సిపాలిటీ వివరించాల్సి ఉండగా కొందరికి ఓ టైపు మరికొందరికి మరో టైపు గా వ్యవహరిస్తున్నారని ఇటీవలే పట్టణంలో ఓ బిల్డింగ్ అక్రమంగా కడుతున్నారని వెంటనే అక్కడ కూచివేతలు చేపట్టారు మరియు మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి గారికి జరుగుతుంటే కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు ప్రజలు సిద్ధం అవుతున్నారు. మున్సిపాలిటీ ఈ అనైతిక తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా భవన నిర్మాణ అక్రమ పనులను మున్సిపాలిటీ నిలిపివేస్తుందా లేదా చూడాలి.

# అంగన్వాడి విద్యార్థుల యూనిఫాం దుస్తులు కుట్టడానికి అవకాశం ఇవ్వండి

## డిఆర్డిఏ, మెప్మా అధికారుల లోపాయికారి ఒప్పందంవల్లే ముగ్గురికి మాత్రమే అనుమతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ అనుమతుల ప్రకారం నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సంబంధించిన స్కూల్ యూనిఫామ్ లను కుట్టి ఇవ్వడానికి ఆసక్తి గల మహిళల నుండి డిఆర్డిఏ శాఖ 80 వేల నుంచి లక్ష వరకు దుస్తులను కుట్టడానికి మహిళలకు జీవనోపాధి ఇచ్చేందుకు మహిళలకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం చెప్తున్నా నిజామాబాద్ లో మాత్రం డిఆర్డిఏ, మెప్మా అధికారుల నిర్లక్ష్యం వల్ల కేవలం ఇద్దరూ ముగ్గరికి మాత్రమే దుస్తులను కుట్టడానికి లోపాయికర ఒప్పందం కుదుర్చుకున్నారని అనుమానం కలుగుతుందని పలువురు మహిళలు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత మహిళలు ప్రజావాణిలో వారు ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. అందరికీ అవకాశం కల్పించాలని, డి ఆర్ డి ఏ అధికారుల వద్దకు తాము యూనిఫామ్ దుస్తులు కుడుతామని అడగగా మెప్మా అధికారులకు అడగాలని అది వారికే వర్తిస్తుందని ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు తప్ప తమకు మాత్రం జీవనోపాధి కల్పించడం లేదని ఫిర్యాదు చేశారు. తమకు తక్షణమే అధికారులు చేపట్టాలని, అలాగే జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ

## చింపుల సత్యనారాయణ రెడ్డి

## రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లకు రామన్నగూడ గ్రామానికి చెందిన ఆరు మంది విద్యార్థులు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నారు. అయితే ఆ 6 మంది విద్యార్థులకు ఉచితంగా సోమవారం సైకిలను చిపుల సత్యనారాయణ రెడ్డి పంపించేశారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులతో కలిసి సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతలు ఎదగాలని విద్యార్థులకు సత్యనారాయణ రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాణిక్య రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులున్నారు.

# ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలి

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 20ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ స్వీకరించారు. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని అన్నారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# పోలీస్ శిక్షణ సెంటర్ పరిశీలన







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రాన్ని సోమవారం సీసీ సాయి చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాబోయే శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు, వసతులు అందుబాటులో ఉండాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. పోలీస్ శిక్షణ సెంటర్ భవిష్యత్ పోలీస్ అధికారుల పాత్రను తీర్చిదిద్దే కేంద్రమన్నారు. శిక్షణా పరికరాలు, శిక్షకులు, తగిన వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. సెంటర్లో వసతులు, ట్రైనింగ్ సెంటర్ గదులు, వంటశాల , నీటి సరఫరా, శౌచాలయాలు ,ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను పరిశీలించారు. తక్షణమే కొంతమేర మరమ్మతులు చేపట్టాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై ఎమ్. రమ, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్ పంపిణీ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** చలికాలంలో విధుల నిర్వహణ కష్టమవుతున్నదన్న ముందు జాగ్రత్తలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి నిజామాబాదులోనీ ఎఆర్, సివిల్ పోలీస్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, హావర్ సాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉలెన్ జాకెట్స్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సబ్-ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, ఆర్ఎస్ఐలు నిషిత్ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి



**అక్షర విజేత గజ్వేల్ :** ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన పాములపర్తి గ్రామ శివారులో చోటుచేసుకుంది. మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన బ్యాగరి బాలకృష్ణ రోడ్డుమీద నుండి గౌరారం వెళ్తున్న సందర్భంలో ఈ సంఘటన జరిగినట్లు మర్కూక్ ఎస్సై దామోదర్ తెలిపారు. పాములపర్తి శివారులోని కావేరి కంపెనీ కోల్డ్ స్టోరేజ్ ముందు నుండి వెళు _న్న బాలకృష్ణను వెనకవైపు నుండి %ూ 13 ూ% 0666 అనే నంబరు గల కారు ఢీకొట్టడం జరిగిందని అటుగా వెళుతున్న ప్రయాణికులు గుర్తించి వెంటనే అంబులెన్స్ కు గ్రామస్తులకు సమాచారం అందించారని తెలిపారు. అనంతరం మెరుగైన చికిత్స కొరకు గజ్వేల్ ప్రభుత్వ ఆస్పటల్ కు తరలించారని మధ్యాహ్నా సమయంలో చికిత్స పొందుతూ బాలకృష్ణ మృతి చెందారని రోడ్డు ప్రమాదంలో బాలకృష్ణ మృతి పట్ల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దామోదర్ తెలిపారు.

# గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ లో మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ కళాశాల,టెన్త్ క్లాస్ విద్యార్థినులకు గజ్వేల్ డివిజన్ సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సామల సత్యనారాయణ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మెంటల్ హెల్త్ ప్రోగ్రాం ను లయన్ డాక్టర్.మామిడాల శ్రీనివాస్ సైకాలజిస్ట్ ప్రారంభించారు.వారు విద్యార్థులకు విద్య పరంగా,మానసిక పరంగా,సామాజికపరంగా,నైతిక పరంగా,ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ హబ్ లో గల కళాశాల విద్యార్థినులు,పదవ తరగతి విద్యార్థినులు,వసతి గృహ సంక్షేమ అధికారులు జ్యోతి,గీతాంజలి,స్వప్న,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు యాదవ్.





**అక్షర విజేత,కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని పోలియోను అంతమొందించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాయిత రాజు యాదవ్ ఉన్నారు. ఆదివారం నాలుగవ డివిజన్ అంబేద్కర్ నగర్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో పలు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రులు 5 ఏళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్ మనోహర, ఆశా వర్కర్ లక్ష్మి, నాయకులు ముక్క నరసింహ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి. కాంగ్రెస్ పార్టీ ఐదవ డివిజన్ ఇంచార్జి రాజ్ కుమార్ గౌడ్.అయిదు సంవత్సరాల లోపు పిల్లలకు, తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని ఐదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అబ్బగోని రాజ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేశంలో తెలంగాణను పోలియో రహితంగా ఉంచాలని ఆదివారం జవహర్ నగర్ లోని ఐదవ డివిజన్ అంబేద్కర్ నగర్లో ఏర్పాటు చేసిన కేంద్రంలో పలు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయ, ఆశ కార్యకర్త స్వరూప, నాయకులు పొలాస కిరణ్ కుమార్, బొంతల దినాకర్, తదితరులు పాల్గొన్నారు.

# చదువు తో పాటు ఆటపాటల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న అక్కా చెల్లెళ్ళు






**అక్షరవిజేత మామడ:** చదువులో ముందుండటమే కాకుండా చురుగ్గా నృత్యాల్లోనూ పాల్గొని తమ ప్రతిభ చూపిస్తున్నారు చిన్నారులు ...మండలంలోని పొన్కల్ గ్రామానికి చెందిన గడ్చంద రవి కూతుళ్లు నందిని తొమ్మిదవ తరగతి, హర్షిని ఏడవ తరగతి చదువుతున్నారు.ఈటీవీ చానెల్ లో ప్రసారమయ్యే శ్రీదేవి డ్రామా కంపెనీ షో లో చక్కటి ప్రతిభ కనబరిచారు. ఇటీవల వీపీఎస్ అకాడమీ కొరియోగ్రాఫర్ వరప్రసాద్ మాస్టర్ పర్యవేక్షణలో నృత్యాలను ప్రదర్శించారు. మరో మాస్టర్ జీవన్ వీరి ప్రతిభను చూసి శ్రీదేవి డ్రామా కంపెనీకి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో నృత్యాలు చేయడంతో చూపరులను ఆకట్టుకున్నారు. మండల, జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికై చిన్నారులు టీవీలో కనిపించడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ప్రతిభ గల చిన్నారులు చదువుతో పాటు డాన్సుల్లో రాణించడంతో పలువురు ప్రశంసిస్తున్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు, కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన,మహాధర్నా








**అక్షర విజేత ఖమ్మం కలెక్టరేట్ :-** భారతదేశ ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ మీద సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూట్లను విసిరి వేయడాన్ని ఖండిస్తూ...ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన ప్రదర్శన..మహా ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత తూ రు గంటి అంజయ్య మాదిగ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులువహించగా, ముఖ్యఅతిథిగా, కందికట్ల విజయ్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్పి అనుబంధ సంఘాల ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులు గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీంకోర్టులోప్రజాస్వామ్యవాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పై విషయమై అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవా యి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి తన బూటు విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగినదాడి.అనాగరికమైనది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసినది దళిత, పీడిత వర్గాల ప్రజలు తీవ్ర మనోవేదనకు గురిచేసినది అందువల్ల ఈ దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన గవా యి కోర్టు చీఫ్ జస్టిస్ కావడం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆదిత్య కులాల శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అందుకే అహం పూరితంగా దాడికి తెగబడ్డారు కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తుల మీద తక్షణమే కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అలాగే దాడికి వెనక ఉన్న శక్తులను గుర్తించి చిట్టపడేలా వారికి శిక్ష పడేలా ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో ఉన్న అనుభవం కలిగిన ప్రజా స్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలని కాకుండా ఇలాంటి సంఘటనలను న్యాయవ్యవస్థలో మరల పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని తీసుకొని ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని మేము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని కొడతా ఉన్నాం... అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది.

**ఈ నిరసన ప్రదర్శన. మహా ధర్నా కార్యక్రమంలో విహెచ్పిఎస్**

జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్లి, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పిరాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్షులు, నాయకులు..... పగిడి కత్తుల ఇదయ్య, గాజుల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పినరసింహారావు మాదిగ, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ వెంకన్న, తూరు గంటి రాము, బాకీ శ్రీను, మంద గోపాలరావు, కంచర్ల మోహన్, పడిశాల నాగేశ్వరరావు, గోవిందా సురేష్, లంజపల్లి భద్రం, కట్టెకోల వెంకటేశ్వర్లు, మరికంటి శేఖర్, కిన్నెర నాగరాజు, గోపాల్, మహేష్, గుర్రం వీరన్న, చాగంటి నరసింహారావు, సూర్య పెల్లి వెంకటరత్నం, బుట్టి శీను, తగరం వెంకన్న, కొలకపోగు వెంకట్రావు, గట్టి గుండె కిషోర్, పగిడిపల్లి రవీందర్, చిర్ర ఉపేందర్, గుండె నాగరాజు, రాజు, పంది వీరన్న, దాసరి వెంకన్న, మరి శేషు, మేడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నది పునరుజ్జీవనం కోసం తక్షణ కార్యాచరణ

**(సి.హెచ్. ప్రతాప్)**

**అక్షరవిజేత :** హైదరాబాద్ నగరానికి మూసీ నది కేవలం జల వనరు మాత్రమే కాక, నగర చరిత్ర, సంస్కృతికి కూడా జీవనాధారంగా ఉంది. శతాబ్దాలుగా నగరంతో మమేకమైన మూసీ, అప్పుడప్పుడూ విపత్తులకు కారణమైంది. 1908లో జరిగిన ఘోర వరదల సమయంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన తరువాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వంటి జలాశయాలు నిర్మించబడ్డాయి. ఇవి కేవలం ఇంజనీరింగ్ అద్భుతాలు మాత్రమే కాక, ప్రకృతి ప్రకోపం నుండి నగరాన్ని రక్షించే రక్షక కవచాలుగా నిలిచాయి. కానీ 2025లో జరిగిన వరదలు మూసీ నదీ నిర్వహణలో ఇంకా లోపాలు ఉన్నాయని స్పష్టంగా చూపించాయి. అధిక వర్షపాతం ప్రధాన కారణమైతే, జలాశయాల నుండి నీటిని విడుదల చేసే విధానంలో సాంకేతిక సమస్యలు, ముందస్తు అంచనా లోపాలు మరింత సమస్యలు రేకెత్తించాయి. ఇదే కారణంగా, మూసీ ఫ్రంట్ ప్రాజెక్ట్ వంటి దీర్ఘకాలిక పునరుద్ధరణ ప్రణాళికలు వేగవంతం చేయాల్సిన అవసరం నెలకొంది. వాస్తవానికి, మూసీ నది పాత కాలంలో జీవజలాన్ని అందించినా, పట్టణ విస్తరణ, ఆక్రమణల, వనరుల దుర్వినియోగం కారణంగా మురుగునీటి కాలువగా, వ్యర్థాల నిలయంగా మారింది. నది గర్భంలో మరియు పరివాహక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు, ఉత్పత్తి అయ్యే మురుగునీటిని నేరుగా నదిలో వదిలివేత, ప్రవాహ మార్గాన్ని సాంకేతికంగా తగ్గించడం వల్ల, ఏ చిన్న వరద వచ్చినా నది ఉగ్రవాహనంలా మారుతోంది. నదీ పునరుద్ధరణలో, జలాశయాల క్రమనిర్వాహణలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులు తప్పనిసరి. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నీటి విడుదల పద్ధతులు సమగ్ర పర్యవేక్షణకు లోబడి ఉండాలి. మురుగునీటి శుద్ధి ప్లాంట్ల సామర్థ్యాన్ని పెంచడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం, నది తీరంలో ఆక్రమణలను తొలగించడం, సహజ ప్రవాహ మార్గాన్ని పునరుద్ధరించడం ద్వారా నది సామర్థ్యం మెరుగుపడుతుంది. వరద హెచ్చరిక, జాగ్రత్త చర్యల కోసం సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేయడం, తీర ప్రాంత నిర్మాణ నిబంధనలను కఠినంగా అమలు చేయడం అవసరం. అలాగే, నదీ పరిరక్షణలో ప్రజల, కమ్యూనిటీ మరియు వృత్తిపరుల భాగస్వామ్యం కూడా కీలకం. నది పునరుద్ధరణతో పాటు, చెట్టు నాటడం, తీర ప్రాంతంలో ఆహార, పారిశుద్ధ్య చర్యలు, మరియు నీటి సంరక్షణ గురించి అవగాహన పెంపొందించడం భవిష్యత్తు వరదల నియంత్రణలో కీలకంగా ఉంటుంది. మూసీ నది పునరుజ్జీవనమే కేవలం అభివృద్ధి పథకం కాదుబీ లక్షలాది ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు అత్యవసర బాధ్యత. తక్షణ చర్యల ద్వారా నది స్వచ్ఛత, ప్రవాహం, ప్రశాంతత సాధించగలిగితే మాత్రమే హైదరాబాద్ సుస్థిర భవిష్యత్తుకు దారి తెరుస్తుంది.

# ట్రేడ్ యూనియన్ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

## ఎస్.ఎస్. మహాదేవయ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి %-% పుల్లారావు



**అక్షర విజేత గరిడేపల్లి :** ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ట్రేడ్ యూనియన్ నాయకులపై కక్ష సాధింపు చర్యలను కేంద్ర ప్రభుత్వం మరియు సంబంధిత శాఖ అధికారులు వెంటనే నిలిపివేయాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు చలిగంటి పుల్లారావు (పుల్లయ్య) డిమాండ్ చేశారు. గత అక్టోబర్ 3న ఎ.ఐ.జీ.డి.ఎస్.యూ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. మహాదేవయ్యను అన్యాయంగా విధుల నుండి తొలగించడాన్ని నిరసిస్తూ, గరిడేపల్లి ఉప తపాల కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట డివిజన్ కార్యదర్శి జి. నాగరాజు పిలుపు మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ, "గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మహాదేవయ్య గారు నిరంతరం కృషి చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సుల అమలుకు 2023 డిసెంబర్ 12 నుండి 15 వరకు చేపట్టిన నిరవధిక సమ్మెలో కీలక పాత్ర పోషించారు. అప్పట్లో తొలగించబడిన సుమారు 2000 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకురావడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పుడు ఆయనపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం కార్మికుల హక్కులపై దాడి," అన్నారు. మహాదేవయ్యను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగులు పెండెం తిరుపతయ్య, షేక్ మహబూబ్ బాషా, ధారావత్ శీను నాయక్, ప్రవీణ్, జీవన్ వనజ, శిరీషా తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఈనెల 15న సూర్యాపేట డివిజన్ కార్యాలయం వద్ద, 22న సర్కిల్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పుల్లారావు పిలుపునిచ్చారు.

# సమతుల ఆహారంతోనే సరైన ఆరోగ్యం లభిస్తుంది.!

## మెదక్ జిల్లా ఇన్చార్జి డి డబ్ల్యు ఓ హేమ భార్గవి !!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా ఇన్చార్జి డి డబ్ల్యు ఓహేమ భార్గవి హాజరైనారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుండే మంచి సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా రాబోయే తరానికి మంచి ఆరోగ్యం అందించిన వారం అవుతామని, ఆరోగ్యకరమైన సమాజాన్ని తయారు చేసుకోవచ్చని , పై ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనం నాణ్యమైన పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉంటే ఉన్నత శిఖరాలకు ఎదుగుదామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు సాయి సౌమ్య మాట్లాడుతూ పిల్లలకు పరిశుభ్రతలపైన మరియు ఆరోగ్యం పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం , టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిల్లలకు ఎస్సే రైటింగ్ ఉపన్యాసాలను పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన ఆకుకూరల స్టాళ్లను డి డబ్ల్యు ఓ సందర్శించి ఎవరైతే ఎక్కువ ఆకుకూరలను సేకరించి తీసుకువచ్చారో ,ఆ విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుమతి మరియు సంతోష మరియు అంగన్వాడీ టీచర్లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపనకు ముస్తాబయితున్న నవగ్రహ మండపం





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించిన గణపతి శివలింగ సహిత నవగ్రహ అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయంలో నవగ్రహ మండపాన్ని నిర్మించడం జరుగుతుందని. ప్రతిష్టాపన మహోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబ్ చేయడం చేయడం జరుగుతుందని ,అదేవిధంగాప్రతిష్టాపన మహోత్సవంరోజు అన్నప్రసాదానికి దాతలు తాళ్లపల్లి కిరణ్మై రాజన్న దంపతులు ముందుకు రావటం జరిగిందని , ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ పండగ లాగా జరుపుకుంటూ ప్రతి ఒక్కరూ తారతమ్యాలు లేకుండా ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# కంతి కిషన్ కు నివాళులర్పించిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గుండెపోటుతో మరణించిన కంతి కిషన్ కి మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ రాందాస్పల్లి కౌన్సిలర్ కంతి దయాకర్ సోదరుడు ఆర్టీసీ డ్రైవర్ కంతి కిషన్ (52) గుండెపోటుతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పు జంగయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, గూడూరు వెంకటేష్, బంటి యూత్ ఫోర్స్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పోలీసుల ఆధ్వర్యంలో నాకా బంది





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో జిల్లా ఎస్పీ ఆదేశానుసారం రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ మరియు సిబ్బంది మండల కేంద్రంలో నాకా బందీ చేసి వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రతి వాహనదారుడు సరైన ధ్రువపత్రాలు లైసెన్సు ఆర్ సి, ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ హెలిమెట్ తప్పనిసరిగా వాహనంతోపాటు కలిగి ఉండాలని అవగాహనా కల్పించారు సరైన దురవపత్రాలు లేని వాహనదారులకు చాలాన్లు విధించారు

# ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలి

**ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**అక్షరవిజేత మహబూబాబాద్ :** ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ తనిఖీ చేయాలని,ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,రెవెన్యూ కె.అనిల్ కుమార్ లతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో సోమవారం నుండి మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి,పరిసరాలను పరిశీలించి,పిల్లలతో కలిసి భోజనం చేసి,వసతి గృహాలలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ఆయన ఆదేశించారు.ప్రత్యేక అధికారులు వారి పర్యటన కార్యక్రమంలో పక్కాగా వసతి గృహాల నిర్వహణ తనిఖీలు చేసి నివేదికను సమర్పించాలని అన్నారు.విద్యార్థిని విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని,సబ్జెక్టుల వారిగా విద్యాబోధనలో అందించి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు.షెడ్యూలు ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించే ఈ విధంగా వసతి గృహాల ప్రిన్సిపల్లను,వార్డెన్లు,టీచర్లను ఆదేశించాలని ఆయన సూచించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులలో మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్ నారాయణ ఎడ్జెర్ల గ్రామంలోని మండల ప్రజపరిషత్ ప్రాథమికోన్నత పాటశాలలో వివిధ పనులకు సంబంధించిన పనులకు గాను ఎటువంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించగలరని కోరారు.బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాటశాలల్లో చదువుతున్నారని అట్టి మా పిల్లల యొక్క ఫీజులు ప్రభుత్వం ద్వారా సకాలంలో చెల్లింపు జరగకపోవడం వలన విద్యార్థులను ప్రైవేటు పాటశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాపరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021-2022 సంవత్సరము తర్వాత అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి జీతభత్యాలు లేవని తమ యొక్క జీతభత్యాలు ఇప్పించగలరని కోరారు.నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఆమంచి లక్ష్మి తనకు ఇందిరమ్మ కమిటీ తీర్మానం ద్వారా ఇందిరమ్మ ఇంటికి ఎంపిక అయ్యాయని దయతో అధికారులు ఇందిరమ్మ ఇంటికి సంబందించిన ఉత్తర్వులను ఇప్పించగలరని కోరారు.వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న46దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి పంపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు,డిసిఓ వెంకటేశ్వర్లు,డిపిఓ హరిప్రసాద్,పశు వైద్య



అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్,వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్,డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి,సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి,వెల్ఫేర్ అధికారిని సబిత,ఎస్సీ,బిసి వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు,శ్రీనివాస్,జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి,లిడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,పర్యవేక్షకులు రాఘవరెడ్డి,వినోద్,జిల్లాలోని మున్సిపల్ కార్యాలయల మేనేజర్లు,డిప్యూటీ తహసిల్దార్లు,అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏటిసి ఏర్పాటు













**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 94 ఏ.టి.సి. సెంటర్లు ఏర్పాటు**

**ఖమ్మం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**అక్షర విజేత ఖమ్మం:-** రాబోయే టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసేలా ఏ.టి.సి. ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, సోమవారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలంటే రొటీన్ గా ఉన్న ఐటిఐ కోర్సులు కాకుండా ప్రస్తుత పరిశ్రమల అవసరాల ప్రకారం నైపుణ్య కోర్సులను డిజైన్ చేయించి ఆధునిక సాంకేతిక కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు ప్రపంచీకరణలో జరిగే మార్పులకు అనుగుణంగా ఏటీసీ కోర్సులు డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా మన యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతిక కేంద్రంలో అందించే కోర్సులను పూర్తి చేసే ముందే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభించేలా టాటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. నిర్వీర్యమైన ఐటిఐలను యువత కు ఉపయోగపడే విధంగా ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. యువతకు ప్రపంచంలో ఎక్కడైనా బ్రతికే శక్తి సామర్థ్యాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ కు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. ప్రస్తుతం ఏసీ లకు చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రపంచం చూస్తుందని, దానికి సంబంధించిన మెకానిక్స్ లో మనం నిష్ణాతులం కావాలని మంత్రి అన్నారు. రాబోయే సాంకేతికతకు మన యువతను సిద్ధం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. యువత ఉపాధి కోసం చూడకుండా నైపుణ్యం సంపాదిస్తే పరిశ్రమలు మన వెంట వచ్చి మంచి వేతనాలు అందించి ఉపాధి కల్పిస్తారని మంత్రి తెలిపారు. ప్రస్తుత ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు డిమాండ్ తగ్గిపోయిందని, అక్కడ ప్రాక్టికల్స్ పరిజ్ఞానం తక్కువగా ఉండటం, కోర్సులు అప్ డేట్ కాకపోవడం వల్ల బీటెక్ చదివినా కూడా ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు సరిపోవడం లేదని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు మంచి నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం, మణుగూరు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాలలో 4 ఏ.టి.సి. లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలకు అవసరమైన ఉపాధి ట్రైనింగ్ శిక్షణ విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏటీసీ కేంద్రంలో ఉన్న కోర్సుల ద్వారా ప్రపంచంలో ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయో విద్యార్థులకు వివరించేలా డిస్ ప్లే బోర్డులు ఏర్పాటు

# ఓట్ల చోరీతో బిజెపి దొంగాటు

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన**

**అక్షర విజేత ఖమ్మం:-** దేశంలో ఎన్నికలు స్వచ్ఛంగా జరగాలని గత పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు కోట్ల ఓట్లు తేడాలు ఉన్నాయని ఆరోపణలకు బలం చేకూరుతోందని వివిధ దశల్లో జరిగిన ఎన్నికలపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి అన్నారు. రెండో దశ పోలింగ్ లెక్కలు నేటికీ అందుబాటులోకి రాకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఓబీసీ సెల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన ఆరోపించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 25వ డివిజన్లో వడ్డెబోయిన సారథ్యంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాలు స్వీకరించారు. భారతదేశం డిజిటల్ విప్లవంలో ప్రపంచంలో ముందడుగు వేస్తుందని చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా క్షణాల్లో రావాల్సిన డిజిటల్ ఎన్నికల ఫలితాలను రోజుల తరబడి పెండింగ్లో పెట్టి ప్రకటించడం పట్ల అనుమానాలకి తావిచారని అన్నారు. డిజిటల్ విప్లవం కాకముందు ప్రతి ఎన్నికల్లో పోలింగ్ పూర్తయిన రోజు గాని ఆ మరుసటి రోజు గాని ఎలక్షన్ కమిషన్ లెక్కలను వివరించేదని గుర్తు చేశారు. డిజిటల్ విప్లవం నడుస్తున్న నేటి రోజుల్లో క్షణాల్లో తేలాల్సిన లెక్కలను కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. 11 రోజులపాటు ఆలస్యంగా ప్రకటించిన పార్లమెంట్ ఎన్నికల లెక్కల్లో ఒక్కో రాష్ట్రంలో పెద్దఎత్తిన తేడాలు వచ్చాయని అన్నారు. ఇలా రకరకాల తేడాలు వచ్చాయని ఇవన్నీ పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను తారుమారు చేశాయని



నిపుణులు అంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ తుమ్మూరు రామిరెడ్డి, 25వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగేశెట్టి రాధాకృష్ణ, పోలింగ్ బూత్ సభ్యులు బొడ్డు మధు, వెంకన్న, గట్టి కొండ గురుమూర్తి, ఎర్రగుంట ఉదయ్, పెంటి లక్ష్మయ్య, గోజే మన్దీప్, ఎస్.కె ఖాజా, ఎండి జానీ, కందికొండ శ్రీను, రాకోండే కృష్ణ, గుజ్జరు శ్రీను తదితరులు




పాల్గొన్నారు.

# మాధవాయి గూడ గ్రామ ప్రజలు కాగజ్ నగర్ కి వెళ్లే రహదారి సమస్య పరిష్కరించాలి: మాజీ జడ్పీటీసీ సభ్యులు పల్లె ప్రకాష్ రావు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బన మండల మాధవాయి గూడ ప్రజల రహదారి సమస్య ని పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ కి గ్రామస్థులతో కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి సభ్యులు ప్రకాష్ రావు కలెక్టర్ తో మాట్లాడుతూ గ్రామస్థులు నిత్యావసర పనుల నిమిత్తం రోజు ఊరికి సమీపాన గల కాగాజ్ నగర్ కి రాకపోకలు సాగిస్తారాని అయితే ఊరు ప్రక్కనుండి జగన్నాథ్ పూర్ ప్రాజెక్ట్ కాలువ తవ్వడం జరిగింది కాని ప్రాజెక్ట్ పని అసంపూర్తి గా మిగిలి పోయింది ప్రతి రోజు కాలువ పై నుండి కాగజనగర్ వెళ్ళాలి కాలువ దాటడం ప్రజలకి ప్రాణ గండంగామారింది కావున కాలువ వద్ద రాకపోకలు సాగించుట కొరకు తగు చర్యలు తీసుకువాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు పర్వతాలు ముంజం రవీందర్ బీమాన్కర్ సుధాకర్ అల్గం సంతోష్ అర్జు చౌదరి కిషన్ బండి రాజు బీమాన్కర్ కుమార్ మరియు మాధవయి గూడా గ్రామస్థులు పాల్గొన్నారు

# వైభవంగా కొరిటికల్ భీమన్న జాతర







**అక్షరవిజేత మామడ:** మండలంలోని కొరటికల్ గ్రామంలో భీమన్న జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర గోదావరి జలాలతో భీమన్న దేవుని గజాలను శుద్ధిచేసి ఆలయంలో ప్రతిష్టించారు. భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను చల్లగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# దశదిన కర్మలో విషాదం

**దినకర్మ స్నానానికి వెళ్లి చెరువులో పడి మృతి**

**మృతునికి భార్య ముగ్గురు పిల్లలు**



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో సోమవారం దశదినకర్మలో భాగంగా మహాసముద్రంలో నీటిలో మునిగి మృతి చెందిన ఘటన తీగుల్ గ్రామానికి చెందిన సర్ధగాని రాజు (35) అనే యువకుడు గ్రామంలోనే టెంట్ హౌస్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా సోమవారం తన కులానికి చెందిన ఇద్దరి దశదినకర్మ కార్యక్రమానికి గ్రామంలోని మహాసముద్రం చెరువు కట్టకు తలనీలాలు తీసుకోవడానికి వెళ్లారు.తలనీలాలు తీసుకుని స్నానం కోసం చెరువులోకి దిగిన రాజు ప్రమాదవశాత్తు నీట మునిగారు.వెంటనే కుటుంబ సభ్యులు నీట మునిగిన రాజును బయటకు తీశారు. రాజు అప్పటికే మృతి చెందారు. విషయం పోలీస్ లకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు కూతుర్లు విక్షిత హాసీని, కొడుకు నితిన్ ఉన్నారు.

# బిజెపిలోకి ఖమ్మం డాక్టర్ న్యూరో సర్జన్ కె. మారుతి గౌడ్

**బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఆధ్వర్యంలో చేరిక.**

**పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు.**





**అక్షర విజేత ఖమ్మం: -** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తెలంగాణ రాష్ట్రంలో తన బలాన్ని మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ డాక్టర్, న్యూరో సర్జన్ అయిన డాక్టర్ కె. మారుతి గౌడ్ సోమవారం అధికారికంగా బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలోని రాష్ట్ర బిజెపి కార్యాలయం నందు జరిగిన ఈ ముఖ్య కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు మారుతి గౌడ్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితోపాటు మరో 50 మందిని కూడా పార్టీలోకి ఆహ్వానించి బిజెపి కండువా కప్పారు. ఖమ్మం నుంచి వచ్చిన డాక్టర్ మారుతి గౌడ్ చేరిక పార్టీకి, ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో, మరింత బలాన్ని చేకూరుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైద్యరంగంలో ఆయనకున్న అనుభవం, ప్రజాసంబంధాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయన్నారు. అనంతరం మారుతి గౌడ్ మాట్లాడుతూ, బిజెపి సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం నచ్చడం వల్లే తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. తన వృత్తిపరమైన అనుభవంతోపాటు, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలను వేదికగా చేసుకుంటానని, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, సన్నీ ఉదయ్ ప్రతాప్, నంబూరి రామలింగేశ్వరరావు, మండడపు సుబ్బారావు,ఆకుల నాగేశ్వరావు, బోయినపల్లి సురేష్,కొండా గోపి, రుద్రగాని మాధవ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షర విజేత, దేవరకొండ :** రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజా సేవలకు గౌరవ సూచకంగా, ఎస్సారెస్పీ స్టేజ్-2 ప్రాజెక్టుకు ఆయన పేరును నామకరణం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తుంగతుర్తిలో నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి పాల్గొని, వారి సేవలను స్మరించారు ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రజా సేవకుడిగా తన జీవితమంతా ప్రజల సంక్షేమం కోసం పోరాడిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకే కాకుండా తెలంగాణ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారని స్మరించుకున్నారు ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకురావడంలో ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని గుర్తు చేశారు. అటువంటి మహానేత సేవలను గుర్తిస్తూ ఎస్సారెస్పీ స్టేజ్-2 ప్రాజెక్ట్‌కి ఆయన పేరును పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఇది దామోదర్ రెడ్డి త్యాగాలకు, ప్రజా సేవలకు దక్కిన నిజమైన గౌరవమని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం వినోదం మిళితమైతేనే విద్యార్థులలో ఆసక్తి పెరుగుతుంది

**ప్రగతి పాఠశాలలో లో 3డి ప్లానిటోరియం షో**








**అక్షరవిజేత,రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ప్రగతి పాఠశాలలో సోమవారం నిర్వహించిన 3డి ప్లానిటోరియం విజ్ఞాన కార్యక్రమం విద్యార్థులను ఆకట్టుకుంది. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు నక్షత్రాలు, గ్రహాలు, గెలాక్సీల అద్భుత ప్రపంచాన్ని ప్రత్యక్షంగా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు.చిన్న తరగతుల విద్యార్థులకు సౌరమండల పరిచయం, భూమి%-%చంద్రుని కదలికలు, పగలు%-%రాత్రి మార్పు, ఋతువుల మార్పు వంటి అంశాలను సరళంగా చూపించగా,పెద్ద తరగతుల విద్యార్థులకు నక్షత్ర సమూహాలు,గెలాక్సీలు,బ్లాక్ హోల్‌లు,అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల ప్రయాణం వంటి అధునాతన విషయాలను 3డి రూపంలో ప్రదర్శించారు.విద్యార్థులు తాము తరగతుల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో ఆసక్తి మరింత పెరుగుతుంది.శాస్త్ర విజ్ఞానం, ఖగోళశాస్త్రంపై అవగాహన కలుగుతుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ ు "విజ్ఞానం వినోదంతో మిళితమైతేనే విద్యార్థుల్లో ఆసక్తి పుడుతుంది. ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లో ఊహాశక్తి, ప్రశ్నించే స్వభావం, పరిశోధనా దృక్పథం పెంపొందిస్తాయిఅన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని 3డి ప్రదర్శనను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

## అకారణంగా పాఠశాలనుంచి తొలగించిన విద్యార్థిని చేర్చుకోవాలి

### కారకులైన హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

### తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ డిమాండ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం, దుబ్బాక్ జడ్పిహెచ్‌ఎస్ (తెలుగు మీడియం)లో 9వ తరగతి చదువుతున్న రామావత్ చరణ్ అనే విద్యార్థిని మొబైల్ ఫోన్ తెచ్చాడనే చిన్న కారణంతో అవమానించడమేగాక పాఠశాల నుండి బహిష్కరించడం శోచనీయమని, అందుకు కారణమైన ప్రధానోపాధ్యాయుడిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపి చర్య తీసుకుని విద్యార్థికి న్యాయం చేయాలని తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ నిజామాబాద్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యూసుఫ్ బిన్ అబూద్ కోరారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బకలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో చదువుతున్న రామావత్ చరణ్ అనే విద్యార్థి పాఠశాలలో మొబైల్ ఫోన్ తెచ్చాడని కారణంగా ప్రధానోపాధ్యాయుడు పాఠశాలనుంచి బహిష్కరించారని విద్యార్థికి జరిగిన అన్యాయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించాడు. దుబ్బాక్ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు రామావత్ చరణ్ అనే విద్యార్థిని పాఠశాల నుండి తొలగించి, అవమానించడమేగాక విద్యార్థికి బదిలీ సర్టిఫికేట్ (టిసి) ఇచ్చి, అతని నమోదును పాఠశాల రికార్డుల నుండి తొలగించాడని ఆయన పేర్కొన్నారు. కాబట్టి, ధర్పల్లి లోని దుబ్బాక్ ప్రధానోపాధ్యాయుడిపై వెంటనే అవసరమైన చర్య తీసుకోవాలని, దయచేసి అతన్ని సస్పెండ్ చేయాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ప్రధానోపాధ్యాయుడిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు.

## తాటిచెట్టు పై పిడుగు



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలో సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది భారీ శబ్దంతో ఉరుముతూ రామాజీపేట రోడ్డులో ని తాటిచెట్టు పై పిడుగు పడి మంటలు వ్యాపించాయి. రోడ్లన్నీ జలమయమై వాగును తలపించాయి. భారీ వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## జెడ్ సర్టిఫికెట్స్ పై అవగాహన సదస్సు ( ఉత్పత్తిదారులకు)...



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ఎంపీడీవో కార్యాలయం మరియు మరియు వెలుగు కార్యాలయంలో మండలంలో గల వివిధ రకాల తయారీ ఉత్పత్తిదారులకు జెడ్ సర్టిఫిట్ వల్ల కలిగే లాభాలు ద్వారా స్టేట్ అండ్ సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా పొందే లాభాలు ర్యాంపు ప్రోగ్రాం మేనేజర్ షాన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ అనుబంధ సంస్థల ప్రతినిధులతో జెడ్ ప్రోగ్రాం ద్వారా ఉత్పత్తిదారులు పొందే లాభాలు బ్రౌన్, సిల్వరు, గోల్డ్ , సర్టిఫికెట్ల ద్వారా పొందే రాయితీలు దేశవ్యాప్తంగా ఉత్పాదకతను ఒక శక్తివంతమైన ప్రామాణికంగా తీసుకుని ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పరంగా చేస్తున్న కృషి రానున్న రోజుల్లో ఉత్పత్తి దారులలో మరింత ఆర్థిక స్వలంబన సమకూర్చే దిశగా ఎగుమతులు దిగుమతులు చేసుకునేందుకు వీలుగా రూపొందించబడిన ఈ జెడ్ సర్టిఫికేషన్ ద్వారా ప్రజలు యొక్క ఆర్థిక పరిస్థితి మరింత మెరుగుపడే విధంగా ఉంటుందని ఈ సర్టిఫికెట్ ద్వారా ఉత్పత్తిదారుడు తయారుచేసిన ప్రతి వస్తువు నిజ నిర్ధారణ పొందినదిగా మార్కెట్లో గుర్తింపు పొందే విధంగా వ్యవహరించడానికి వీలుగా పొందించబడిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే దిశగా ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలోఅత్తారావు, నాగరాజు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలతో పిల్లల భవిష్యత్తు సురక్షితం



**అక్షర విజేత షాబాద్ :** పోలియో చుక్కలు వేయిద్దాం.. చిన్నారుల జీవితాలను కాపాడుకుందాం.. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని కోట లక్ష్మి అన్నారు. షాబాద్ మండలం బోడంపహాడ్ గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోట లక్ష్మి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగామాట్లాడుతూ..అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించి విజయం సాధించాలన్నారు. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించి,చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోట లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ పోలియో కార్యక్రమంలో ఉమా రాణి సరిత పాల్గొన్నారు

## ఖమ్మం లో ఓట్ చోరీ గద్దె చోడ్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మలు








### క్యాంప్ కార్యాలయంలో ర్యాలీ జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మల.

**అక్షర విజేత :** క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

**ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ** రాహుల్ గాంధీ పిలుపుతో ప్రజా ఉద్యమంలా ఓట్ చోరీ సంతకాల కార్యక్రమం.ప్రతి పౌరుడు ఓట్ హక్కు వినియోగించేలా ఓట్ చోరీ తో దేశ వ్యాప్తంగా ఉద్యమం మోదీ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఓట్ చోరీ ర్యాలీ.ఒకే రోజు ఖమ్మం నియోజక వర్గంలో ఓట్ చోరీ సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు.



## యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దు





### గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నివారణకు ప్రజల సహకారం చాలా ముఖ్యం

### మర్కూక్ ఏఎస్ఐ రవీందర్





**అక్షర విజేత గజ్వేల్ :** నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి మర్కూక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరకపట్ల గ్రామ శివారులో ఉన్న ఫ్యాక్టరీలలో గ్రామంలో ఉన్న కిరాణా షాపులలో టీ కొట్టులు, మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మర్కూక్ ఏఎస్ఐ రవీందర్, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో యువకులు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి వారి ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా మర్కూక్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

### కల్లు గీత కార్మిక సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు మారగోని శ్రీరా శీ మూర్తి గౌడ్



**అక్షరవిజేత,తుర్కపల్లి :** తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభ ఈనెల 28 న చౌటుప్పల్ లోని ఎస్ యం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి మహా సభను విజయవంతం చేయాలని తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరా%శీ%మూర్తి గౌడ్ కల్లు గీత కార్మికులకు పిలుపునిచ్చారు తుర్కపల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు తుర్కపల్లి, ముక్కలపల్లి కల్లు గీత కార్మికులతో కలిసి జిల్లా మహా సభ కరపత్రం విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, తుర్కపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, మరియు తుర్కపల్లి,ముల్కలపల్లి కల్లు గీత కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పోలియో ముఖ్యం





**అక్షర విజేత షాబాద్ :** షాబాద్ మండలం అంతారం గ్రామంలో పోలియో చుక్కల రెండవ రోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. అంగన్‌వాడీ టీచర్ ఇందిరా చిన్నారులకు చుక్కలు వేయడంలో కీలక పాత్ర పోషించి, ప్రతి పిల్లవాడి ఆరోగ్యాన్ని పరిశీలించి, తల్లిదండ్రులకు చుక్కల ప్రాముఖ్యతను బలంగా వివరించారు. ఆమె స్పష్టంగా చెప్పారు: పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి చుక్కలు తప్పనిసరిగా ఇవ్వకపోతే, పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఆశా వర్కర్ మంజా కార్యక్రమంలో సక్రమంగా సహకరించారు. %జ%9 క్రిష్ణ , గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై తమ పిల్లలకు చుక్కలు వేయించటం ద్వారా ప్రాజెక్ట్ విజయానికి దోహదపడగా, ఈ కార్యక్రమం గ్రామంలో ఆరోగ్య అవగాహన పెంచే ప్రభావాన్ని చూపింది. ఇందిరా తల్లిదండ్రులకు బలమైన పిలుపునిచ్చి, "ప్రతి చిన్నారి ఆరోగ్య భద్రత కోసం చుక్కలు తప్పక వేయించాలి" అని ఉద్ఘాటించారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ.....



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటనారాయణ సారధ్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. మోటార్ బైక్ ర్యాలీ కోటనందూరు ప్రధాన రహదారుల గుండా సాగినది .22బి09బి2025 ఇది నుండి కేంద్ర ప్రభుత్వము జిఎస్టి తగ్గించడం వల్ల అన్ని వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతుందని తెలుపుసు 19బి10బి2025 తేదీ వరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించుట. ప్రతిరోజు ఒక కార్యక్రమం మండల స్థాయిలో మరియు గ్రామ సచివాలయ స్థాయిలో నిర్వహించుచున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం..



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గలచిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం జరిగినది. చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరావు 12మంది చిన్నారులు చేత చేయించారు. మండలంలో మిగిలి వారు ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చును అన్నారు.చిన్నారులు తల్లిదండ్రులను ఇంటి వద్ద చే యా వ్యాయామాలు, పౌష్టికాహారాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు రాంబాబు శ్రీనివాస్ చిన్నారులు తల్లిదండ్రులు తదితరు పాల్గొన్నారు.

## వేసవిలో చేతులపై టాన్ పేరుకుండా.. రంగుని మెరుగుపరిచేందుకు ఈ సింపుల్ టిప్స్ ట్రై చేయండి..



వేసవిలో ముఖాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ఎంత ముఖ్యమో, చేతులను జాగ్రత్తగా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. అటువంటి పరిస్థితిలో చేతులపై టాన్ ను తొలగించడానికి ఇంట్లో ఉన్న కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. ఇది చేతుల రంగును పెంచడమే కాదు వాటికి సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. కనుక ఇంట్లోనే ఏ వస్తువులతో టాన్ రిమూవల్ మాస్క్ తయారు చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.. వేసవి కాలం చాలా సమస్యలను తెస్తుంది. ముఖ్యంగా చర్మ సంరక్షణ విషయానికి వస్తే తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం టాన్ అవ్వడం సర్వసాధారణం. దీంతో ముఖ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపించే మనం.. చేతుల విషయంలో కేరింగ్ ను విస్మరిస్తాము. అయితే చేతులకు కూడా జాగ్రత్త అవసరం. ప్రత్యక్షంగా సూర్య కిరణాలు తాకడం వలన చేతుల రంగును మారుస్తాయి. అవి పొడిగా, ముదురు రంగులో కనిపిస్తాయి. టానింగ్ తొలగించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే కొన్నిసార్లు అవి ఖరీదైనవి, కొన్నిసార్లు రసాయనాల కారణంగా ప్రజలు వాటిని ఉపయోగించడానికి ఇష్టపడరు. అటువంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన పరిష్కారం వంటింటి చిట్కాలు. ఇంట్లో దొరికే పదార్థాలతో తయారుచేసిన మాస్క్‌లు టానింగ్‌ను తగ్గించడమే కాదు చర్మానికి పోషణనిచ్చి, స్కిన్ కు సహజ మెరుపును తిరిగి ఇస్తాయి. కనుక వేసవిలో టానింగ్ వల్ల ప్రభావితమైన చేతుల రంగును మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని సులభమైన, ప్రభావవంతమైన ఇంట్లో తయారుచేసే మాస్క్‌ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. శనగపిండి, పసుపు, పెరుగు మాస్క్ వేసవిలో చేతులపై వచ్చే టానింగ్‌ను తొలగించడానికి శనగపిండి మాస్క్ ఒక అద్భుతమైన నివారణ. దీని కోసం 2 చెంచాల శనగపిండి, 1 చిటికెడు పసుపు , 1 చెంచా పెరుగు కలిపి పేస్ట్ తయారు చేసుకోవాలి. దీని తర్వాత దానికి కొన్ని చుక్కల నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని చేతులకు రాసుకుని 20 నిమిషాల తర్వాత చేతులు కడుక్కోవాలి. ఈ మాస్క్ ట్యానింగ్‌ను తొలగించడమే కాదు చర్మాన్ని తేమగా కూడా ఉంచుతుంది.

## కంటి నిండా నిద్ర పట్టట్లేదా..? ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



నిద్రలేమి సమస్య ఈ రోజుల్లో చాలా మందిని వేధిస్తోంది. సరిపడా నిద్ర లేకపోతే ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావాలు పడతాయి. ఈ నిద్రలేమికి ప్రధాన కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకుని, ఒకే సమయానికి లేవడం శరీరానికి చాలా మంచిది. కానీ ఈ సమయాలను తరచూ మార్చడం వల్ల శరీరం గందరగోళానికి గురై నిద్ర పట్టకపోవచ్చు. అందుకే ఒకే సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. చాలా మంది పడుకునే ముందు ఫోన్ ను ఎక్కువగా చూస్తుంటారు. ఇది మెదడును నిద్ర మోడ్ లోకి వెళ్లనివ్వదు. మొబైల్ స్క్రీన్ నుండి వచ్చే నీలి రంగు కాంతి నిద్రకు సహాయపడే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుంది. కాబట్టి పడుకునే ముందు కనీసం ఒక గంట పాటు మొబైల్ కు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న డ్రింక్ లు తాగడం వల్ల నిద్రకు ఆటంకం కలుగుతుంది. కెఫిన్ మెదడును చురుకుగా ఉంచి నిద్రను దూరం చేస్తుంది. అందుకే సాయంత్రం తర్వాత ఈ డ్రింక్ లను తగ్గించుకోవడం మంచిది. రాత్రి సమయంలో ఎక్కువగా తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రపోవడానికి కనీసం రెండు గంటల ముందు తేలికపాటి భోజనం చేయడం ఉత్తమం. రోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాయామం ఒత్తిడిని తగ్గించి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. వాకింగ్, యోగా, స్విమ్మింగ్ వంటివి మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తాయి. పగటిపూట ఎక్కువ గంటలు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టదు. మధ్యాహ్నం కాసేపు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, 15 నుండి 20 నిమిషాలకు మించి నిద్రపోవద్దు. సాయంత్రం 3 గంటల తర్వాత పడుకోవడం మంచిది కాదు. ప్రస్తుత బిజీ లైఫ్‌లో పని ఒత్తిడి, వ్యక్తిగత ఒత్తిడి నిద్రను దెబ్బతీస్తున్నాయి. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మెదడుకు విశ్రాంతినిచ్చే పనులు చేయాలి. ధ్యానం, యోగా, పాటలు వినడం, పుస్తకాలు చదవడం వంటివి మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. నిద్రపోయే గది చాలా చల్లగా గానీ, చాలా వేడిగా గానీ ఉండకూడదు. గాలి బాగా వచ్చేలా చూసుకోవాలి. అలాగే పడుకునే మంచం కూడా సౌకర్యవంతంగా ఉండాలి. ఇవి నిద్రకు ఆటంకం లేకుండా చేస్తాయి. మద్యం సేవించడం, పొగ త్రాగడం, జంక్ ఫుడ్ తినడం వంటి అలవాట్లు నిద్రను దెబ్బతీస్తాయి. వీటిని తగ్గించి తాజా పండ్లు, కూరగాయలు, తేలికపాటి రాత్రి భోజనం వంటి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. నిద్రలేమిని చిన్న సమస్యగా తీసిపారేయకూడదు. ఇది ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ఈ చిన్న చిన్న కారణాలను గుర్తించి వాటిని సరిచేసుకుంటే మళ్లీ చక్కటి నిద్రను పొందవచ్చు.

## మీ శరీరానికి కావాల్సిన పోషకాలు వీటిలో ఫుల్ ఉంటాయి..! తినడం అస్సలు మిస్సవ్వొద్దు..!



బాదంలో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. వీటిని రాత్రి నానబెట్టి ఉదయం తినడం వల్ల ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కలుగుతాయి. జీర్ణం, గుండె ఆరోగ్యం, మెదడు పనితీరు, బరువు నియంత్రణ, నిద్ర సమస్యలు వంటి వాటికి బాదం ఎంతో సహాయపడుతుంది. బాదం గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పరగడుపున తింటే శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రోజూ ఇలా చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుంది. రాత్రి పడుకునే ముందు బాదం గింజలను నీటిలో నానబెట్టాలి. ఉదయం వాటిని నీటిలోంచి తీసి వాటిపై ఉన్న పొట్టును తీసేసి తినాలి. ఇలా తింటే బాదంలో ఉన్న పోషకాలు శరీరానికి సులభంగా అందుతాయి. నానబెట్టిన బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి వాటి నుంచి ఉపశమనం కలిగించి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బాదం మంచి ఆప్షన్. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు ఆకలిని నియంత్రించి ఎక్కువగా తినకుండా ఆపుతాయి. తక్కువ కేలరీలు ఉన్నా ఎక్కువ పోషణను అందించే బాదం శరీరాన్ని ఉత్సాహంగా ఉంచుతుంది. బాదంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను కాపాడటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున బాదం తినడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదంలో ఉండే విటమిన్ ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు కణాల ఎదుగుదలకు సహాయపడతాయి. విద్యార్థులు తరచుగా దీన్ని తీసుకుంటే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బాదంలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం నరాలను ప్రశాంతంగా ఉంచి మంచి నిద్ర పట్టడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు దీన్ని తినడం వల్ల నిద్రలో మార్పును గమనించవచ్చు. రోజూ కొన్ని బాదం లను నానబెట్టి తినే అలవాటు చేసుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు పొందవచ్చు.

## కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఉత్తమ వ్యాయామాల గురించి మీకు తెలుసా..?



వేయించిన ఆహారాలు, ఒత్తిడి క్రమంగా కాలేయాన్ని బలహీనపరుస్తాయని చెబుతున్నారు నిపుణులు. మందుల సహాయం తీసుకునే ముందు కాలేయాన్ని లోపలి నుండి బలోపేతం చేసే కొన్ని వ్యాయామాల గురించి తెలుసుకుందాం. మీ కాలేయం సంవత్సరాల తరబడి ఫిట్‌గా, చురుగ్గా ఉండాలని మీరు కోరుకుంటే, ఉత్తమ.. శరీరంలోని ప్రతి భాగం చాలా ముఖ్యమైనది. కానీ ఈ యంత్రం ఇంజిన్ బలహీనంగా మారితే ఏం జరుగుతుంది? మన శరీరంలో కాలేయం ఎంతో ముఖ్యమైది. ఇది శరీరంలోని అతి ముఖ్యమైన, కష్టపడి పనిచేసే అవయవాలలో ఒకటి. కాలేయం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడటమే కాకుండా శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి కూడా పనిచేస్తుంది.

### కపాలభాతి ప్రాణాయామం

ఇది కాలేయానికి అత్యంత ప్రభావవంతమైన యోగా ఆసనం అని భావిస్తారు. ఈ ప్రాణాయామంలో వేగంగా గాలి వదులుతూ కడుపు లోపలికి, బయటకు కదిలిస్తూ ఉంటుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. రోజూ 5-10 నిమిషాలు కపలాభతి చేయడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కపలాభతి అనేది ఒక శక్తివంతమైన ప్రాణాయామం, దీనిలో శ్వాసను వదులుతున్నప్పుడు ఉదర కండరాలు వేగంగా సంకోచిస్తూ సడలిస్తుంటాయి. ఇది కేవలం శ్వాస ప్రక్రియ మాత్రమే కాదు, ఒక రకమైన డీటాక్స్ కూడా.

### కాలేయానికి ఎలా ఉపయోగపడుతుంది?

కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుంది: కపలాభతి కడుపులోని అంతర్గత అవయవాలను సక్రియం చేస్తుంది. ఇది కాలేయంపై పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది: ఈ ప్రాణాయామం కాలేయం వైపు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. కణాలు ఎక్కువ ఆక్సిజన్‌ను అందించడానికి, మెరుగ్గా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. డీటాక్స్‌లో సహాయపడుతుంది: కపలాభతి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగిస్తుంది. కాలేయం పనిని సులభతరం చేస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: మానసిక ఒత్తిడి కాలేయ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. కపలాభతి మనస్సును ప్రశాంతపరుస్తుంది. మరియు హార్మోన్లను సమతుల్యంగా ఉంచుతుంది. మీ కాలేయం ఆరోగ్యంగా ఉండాలని, జీవితాంతం వ్యాధులకు దూరంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతి ఉదయం కేవలం 10 నిమిషాలు కపలాభతి ప్రాణాయామం చేయడం అలవాటు చేసుకోండి. యోగ ఒక బహుమతి లాంటిది. ఇది ఎటువంటి ఖర్చు లేకుండా మిమ్మల్ని అంతర్గతంగా ఆరోగ్యంగా చేస్తుంది.

## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో తెలుసా..?



వెల్లుల్లి ఒక అద్భుతమైన ఔషధ గుణాలు కలిగిన పదార్థం. రాత్రి పడుకునే ముందు పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది ఒత్తిడిని తగ్గించడంతో పాటు నిద్రను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం, షుగర్, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణలోనూ సహాయపడుతుంది. వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

## జామకాయ అనుకునేరు.. కానేకాదు! ఇదోక ప్రకృతి వరం.. క్యాన్సర్, ఊబకాయంకి దివ్యౌషధం..



ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది.. ప్రతిరోజూ మనం వంట కోసం వివిధ రకాల కూరగాయలను ఉపయోగిస్తుంటాం.. అవి నాలుకకు రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంటాయి. అలాంటి కూరగాయలలో చయోటే అదేనండీ సీమ వంకాయ ఒకటి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. బాటిల్ గోర్డ్ లేదా సోరకాయ జాతికి చెందిన ఈ కూరగాయ.. పోషకాలకు మూలం. ఇది ఊబకాయం, ప్రాణాంతక క్యాన్సర్‌లను నివారించడంలో బలేగా సహాయపడుతుంది. మరి వీటిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**గుండె ఆరోగ్యానికి సప్లిమెంట్**

సీమ వంకాయలలో ఫైటోకెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే మైరిసెటిన్ కొలెస్ట్రాల్, వాపు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**చర్మ క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం**

సీమ వంకాయ లోప, బయటి తొక్కలో క్యాన్సర్‌ను నివారించగల యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మ క్యాన్సర్‌ను నివారించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!**

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం

శరీరంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సీమ వంకాయ ఒక గొప్ప ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ రోగులు తినడానికి ఉత్తమమైన కూడా.

**లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది**

సీమ వంకాయకు కాలేయంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా నిరోధించే సామర్థ్యం ఉంది. గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది మంచి ఆహారం. ఎందుకంటే దీనిలోని %దీ%9 ప్రొటీన్ పిండం అభివృద్ధికి, ముఖ్యంగా మెదడు, వెన్నుపాము అభివృద్ధికి సహాయపడుతుంది. ఇది అకాల జనన అవకాశాలను తగ్గిస్తుంది. అధ్యయనాల ప్రకారం సీమ వంకాయలో లుకేమియా, గర్భాశయ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ కణాల పెరుగుదలను నెమ్మదింపజేసే ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. వంకాయలోని యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. ఇది శరీరం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుందని అనేక అధ్యయనాలు చూపించాయి. అలాగే, ఈ వంకాయ వాపుకు దివ్యౌషధం. విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఈ కూరగాయ వర్షాకాలం, శీతాకాలంలో సాధారణంగా కనిపించే వివిధ బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి భలేగా సహాయపడుతుంది.

## ఇలాంటి గుణాలున్నావారు నిత్య అసంతృప్తి వాదులు.. వీరు సుఖంగా ఉండరు.. ఎదుటివారు ఉంటే ఓర్వలేరు..



మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో ఒకరు విదురుడు. అంబిక దాసికి, వ్యాసుడికి జన్మించినవాడు విదురుడు. అతని తెలివితేటల కారణంగా ప్రజలు ఇప్పటికీ విదురుడిని గుర్తుంచుకుంటారు. విదురుడు తన జ్ఞానం, అనుభవం ద్వారా ధృతరాష్ట్రునికి చెప్పిన నీతులను విదుర నీతిగా ప్రసిద్ధిగంచాయి. వీటిని పాటించడం వల్ల జీవితం అత్యున్నత స్థాయిలో ఉంటుందని పండితులు చెబుతారు. అదే విధంగా మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే సరైన మార్గదర్శకత్వం అవసరం.. అని విదుర్ నీతిలో అనేక విషయాలు చెప్పబడ్డాయి. మనిషి జీవితంలో ముందుకు సాగాలంటే ప్రతికూల ఆలోచనలు వదిలి సానుకూల ఆలోచనలు చేయాలి. మంది గొప్ప వ్యక్తుల జీవితాలు, ఆలోచనల నుంచి ప్రేరణ పొందవచ్చు. అలాంటి ఆలోచనలు జీవితంలో ముందుకు సాగడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడతాయి. మహాభారతంలోని ముఖ్యమైన పాత్రలలో మహాత్మా విదురుడు ఒకరు. అతని తెలివితేటలు, జ్ఞానం, కృష్ణ భక్తీ వలన విదురుడిని నేటికీప్రజలు గుర్తుంచుకుంటారు. మహాత్మా విదురుడు చెప్పిన విధానాలను విదుర నీతి అంటారు. మహాత్మా విదురుడు ఎప్పుడూ అసంతృప్తిగా ఉండే వ్యక్తుల గురించి తన నీతి శాస్త్రంలో చెప్పాడు. వీరు ఎప్పుడు సంతోషంగా ఉండరు.. దుఃఖ పడుతూనే జీవితాన్ని గడిపేస్తారని అన్నారు. అసూయ విదుర నీతి ప్రకారం ఇతరుల పురోగతిని చూసి అసూయపడే వ్యక్తి తన జీవితంలో ఎప్పుడూ విచారంగా ఉంటాడు. ఈ రకమైన గుణం అంటే అసూయ గుణం వ్యక్తులకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉంటుంది. అసూయతో జీవించే వ్యక్తి అవతలి వ్యక్తిలో ప్రతికూలత ఆలోచనలను కూడా పెంచుతాడు. ద్వేషించే గుణం ద్వేషం లేదా అసహ్యం అనేది మిమ్మల్ని లోపలి నుంచి దహించి వేసే భావన . ఇతరుల పట్ల అకారణ ద్వేషం ఉన్న వ్యక్తి చివరికి ప్రతికూలత ను ఒంటరితనాన్ని ఎంచుకుంటాడు. అది తప్ప వీరికి మరేమీ మిగలదు. ఇతరులను ద్వేషించే వ్యక్తి తన దగ్గరి బంధువుల నుంచి కూడా దూరం అవుతాడు.

**గబ్బిలాల నుంచి వీటిని నేర్చుకుంటే.. జీవితంలో ఎప్పటికీ బాధపడరు.**

అసంతృప్తి జీవితంలో సంతోషంగా ఉండాలంటే ఉన్నదానితో సంతృప్తి చెందాలి. విదుర నీతి ప్రకారం తనకి ఉన్న దానితో సంతృప్తి చెందని వ్యక్తి ఎల్లప్పుడూ అసంతృప్తిగా ఉంటాడు. అలాంటి వారికి ఆనంద సాధనాలు ఉన్నప్పటికీ వారు ఎప్పుడూ సంతోషంగా ఉండరు.

**కోపం- అనుమానం**

కోపంగా ఉన్న వ్యక్తి జీవితంలో ఎప్పుడూ దుఃఖం ఉంటుందని మహాత్మా విదురుడు అన్నాడు. అధికంగా కోపం తెచ్చుకునే వ్యక్తి జీవితంలో సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. సంబంధాలను కూడా పాడు చేస్తుంది. ఇంకా విదుర నీతిలో ప్రతి చిన్న విషయాన్ని అనుమానించి, తన జీవితాన్ని నిత్యం సందేహంతో గడిపే వ్యక్తి జీవితం దుఃఖించదాంతోనే గడిచిపోతుందని చెప్పాడు. ఇతరులపై ఆధారపడి ఉండటం కష్టపడి పనిచేయడం ద్వారానే విజయం లభిస్తుంది. కష్టపడి పనిచేయడం మానేసి ఇతరులపై ఆధారపడే వ్యక్తికి సమాజంలో తగినంత గౌరవం లభించదు. అలాంటి వ్యక్తి ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడు.

## స్టాక్ మార్కెట్లు క్రాష్ రూ.14లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా పతనం అయ్యాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1031.61 పాయింట్ల (1.35 శాతం) నష్టంతో 76,347.26 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 77,128.35 పాయింట్ల గరిష్టం నుంచి 76,249.72 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 345.55 పాయింట్లు (1.47 శాతం) నష్టంతో 23,085.95 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 23,340.95 పాయింట్ల గరిష్టానికి, 23,047.25 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ-50లో 46 స్టాక్స్ నష్టపోయాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్, బీపీసీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్ నష్టపోయాయి. మరోవైపు యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, హిందూస్థాన్ యూనీ లివర్, ఇండస్‌ఇండ్ బ్యాంకు సహా నాలుగు స్టాక్స్ 0.78 శాతం వరకూ లాభ పడ్డాయి.

## 26 శాతం ప్రీమియంతో స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ లిస్టింగ్




స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓ జారీ ధరతో పోలిస్తే దాదాపు 26 శాతం ప్రీమియంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓలో షేర్ జారీ ధర రూ.140 కాగా, ఇష్యూ ప్రైస్‌పై 25.71 శాతం ప్రీమియంతో రూ.176లకు బీఎస్ఈలో లిస్టయింది. తదుపరి 29.78 శాతం వృద్ధితో రూ.181.70 లకు పుంజుకుంది. మరోవైపు ఎన్ఎస్ఈలో 22.85శాతం వృద్ధి చెంది రూ.172లకు చేరుకుంది. తద్వారా సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,541.97 కోట్లకు చేరుకుంది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓలో 182.57రెట్లు సబ్ స్క్రిప్షన్ అయింది. రూ.133-140 షేర్ ధరపై సంస్థ రూ.410.05 కోట్ల నిధుల సేకరణకు ఐపీఓకు వెళ్లింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.210 కోట్లు, ప్రమోటర్ల వాటాలను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయిస్తామని సెబీకి సమర్పించిన రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పీ)లో ఇంతకు ముందే స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ తెలిపింది.

## నేలచూపులు మరింత క్షీణించిన రూపాయి విలువ



భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.

## ట్యాక్స్‌పేయర్స్‌కు రిబేటు కిక్కు

**ఐటీఆర్-2, 3 ఫారాల్లో క్లెయిమ్‌కు అవకాశం**




గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను సెక్షన్ 87ఏ రిబేటు కోసం అర్హులైన పన్ను చెల్లింపుదారులకు శుభవార్త. అప్‌డేట్ చేసిన ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్) ఫారాలు.. ఐటీఆర్-2, ఐటీఆర్-3ల్లో ఆ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకు వారికి ఆదాయ పన్ను శాఖ అనుమతిచ్చింది. సెక్షన్ 87ఏ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకున్న గడువును పొడిగించి సవరించిన లేదా ఆలస్యంగా ఐటీఆర్‌లను దాఖలుచేసేవారికి ప్రయోజనం చేకూర్చాలన్న బాంబే హైకోర్టు ఆదేశాల మేరకే ఐటీ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్తున్నారు.

### ఏమిటీ 87ఏ కింద రిబేటు?

సెక్షన్ 87ఏ కింద వచ్చే రిబేటు.. పన్ను చెల్లింపుదారులకు ఐటీ భారాన్ని తగ్గిస్తుంది. పాత పన్ను విధానంలో మొత్తం వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపున్నా, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షలలోపున్నా ఈ రిబేటును క్లెయిమ్ చేసుకోవచ్చు. దీనివల్ల ఆదాయ పన్ను 'నిల్'కు మారుతుంది. అయితే గత ఏడాది జూలై 5 నుంచి రకరకాల ఆదాయాలకు సంబంధించి ఈ రిబేటు విషయంలో సాంకేతిక సమస్యల్ని ట్యాక్స్‌పేయర్స్ ఎదుర్కొంటున్నారు. ఐటీ శాఖ నిర్ణయంతో అందులో కొంత స్పష్టత వచ్చినైట్టెంది.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.




**అవేంటంటే..**

**చమురు ధరలు..**

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చమురును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

**రూపాయి పతనం**

అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్టస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**ట్రంప్ విధానాలపై అనిశ్చితి**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.

# ఎఫ్‌డీలపై 8.55% వడ్డీ




సీనియర్ సిటిజన్లకు ఏడాది కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు అత్యధిక వడ్డీరేట్లనిస్తున్నాయి. మొదట్నుంచీ మదుపరులకు సురక్షిత పెట్టుబడి సాధనంగా ఎఫ్‌డీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే సీనియర్ సిటిజన్ల పెట్టుబడులకు ఇవిప్పుడు చక్కని లాభసాటి మార్గంగా నిలుస్తున్నాయి. పైగా సెక్షన్ 80టీటీబీ కింద ఏ బ్యాంక్ డిపాజిట్ల ద్వారా పొందిన వడ్డీ ఆదాయంపైనైనా గరిష్ఠంగా పన్ను మినహాయింపును పొందే అవకాశం సీనియర్ డిపాజిటర్లకున్నది. ఏటా రూ.50వేలదాకా లబ్ధి పొందవచ్చు. ఇక కొన్ని బ్యాంకులు మెచ్యూరిటీ కంటే ముందే డిపాజిట్లను ఉపసంహరించుకున్నా ఎలాంటి జరిమానాలు వేయడం లేదు. రూ.5 లక్షల వరకుండే డిపాజిట్లకు బీమా సదుపాయం కూడా ఉంటుందన్న విషయం తెలిసిందే. డిపాజిట్ చేసిన బ్యాంకులు దివాలా తీస్తే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

**ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో..**

| బ్యాంక్ | వడ్డీరేటు(%) |
|---|---|
| ఇండియన్ ఓవర్‌సీస్ | 7.60 |
| బ్యాంక్ ఆఫ్ బరోడా | 7.35 |
| కెనరా | 7.35 |
| సెంట్రల్ బ్యాంక్ | 7.35 |
| బ్యాంక్ ఆఫ్ ఇండియా | 7.30 |
| పీఎన్‌బీ | 7.30 |
| ఎస్బీఐ | 7.30 |
| యూనియన్ బ్యాంక్ | 7.30 |
| ఇండియన్ బ్యాంక్ | 6.60 |

**ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో..**

| | |
|---|---|
| బంధన్ | 8.55 |
| ఇండస్‌ఇండ్ | 8.25 |
| ఆర్బీఎల్ | 8.00 |
| యెస్ | 7.75 |
| డీసీబీ | 7.60 |
| కొటక్ మహీంద్రా | 7.60 |
| డీబీఎస్ | 7.50 |
| ఫెడరల్ | 7.50 |
| కరూర్ వైశ్యా | 7.40 |
| సిటీ యూనియన్ | 7.25 |
| యాక్సిస్ | 7.20 |
| ఐసీఐసీఐ | 7.20 |
| సౌత్ ఇండియన్ | 7.20 |
| హెచ్‌డీఎఫ్‌సీ | 7.10 |
| ఐడీఎఫ్‌సీ ఫస్ట్ | 7.00 |

# ఆరోగ్య బీమా క్లెయిములు కొత్త మార్గదర్శకాలు తెలుసా..!

**ఐఆర్‌డీఏఐ నిబంధనలు ఏం చెప్తున్నాయ్?**

ప్రదీప్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. ముందుచూపుతో తెలివిగా ఆలోచించి కుటుంబం మొత్తానికీ రూ.15 లక్షలతో ఓ ఆరోగ్య బీమాను తీసుకున్నాడు. రెండేండ్లుగా ఏటా ప్రీమియంలనూ చెల్లిస్తున్నాడు. ఇంతలో తన కుమారుడికి అనారోగ్య సమస్య వచ్చింది. వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఉంది కదా.. అన్న ధైర్యంతో సమీపంలోని ఓ పెద్ద కార్పొరేట్ దవాఖానలో చేర్చాడు. కానీ చికిత్స జరుగుతుండగా.. బీమా క్లెయిమ్ తిరస్కరణకు గురైంది. సరైన పత్రాలు లేవంటూ బీమా సంస్థ చెప్పింది. అన్ని పత్రాలను సమర్పించినా ఈ రకమైన సమాధానం రావడం ప్రదీప్‌ను ఎంతగానో నిరాశపర్చింది. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడ్డ ప్రదీప్‌ను ఆసుపత్రి బిల్లులు ఇంకింత ఆందోళనలోకి నెట్టాయి. ఈ పరిస్థితి మనలో చాలామందికి ఎదురయ్యే ఉంటుంది. అందుకే ఇలాంటి కేసుల్లో ఐఆర్‌డీఏఐ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. మరి అవేంటో తెలుసా.. ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు. అయితే పెరుగుతున్న క్లెయిముల్లో ఎక్కువగా తిరస్కరణకు గురవుతుండటం కనిపిస్తున్నది. వీటన్నింటినీ పరిశీలించిన బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.

**ఇదీ సంగతి..**

గత ఏడాది పాలసీదారుల ప్రయోజనాల రక్షణార్థం ఇన్సూరెన్స్




రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) తెచ్చిన మార్గదర్శకాలు.. డాక్యుమెంటేషన్ అవసరాలను చాలా సులభతరం చేసింది. దీంతో పాలసీదారులపై అనవసరపు పత్రాలను సమీకరించే భారం తగ్గిందని చెప్పవచ్చు. అయినప్పటికీ కావాల్సిన డాక్యుమెంట్లు లేవని బీమా సంస్థలు మీ ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే.. ఏం చేయాలో ఐఆర్‌డీఏఐ తమ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. క్లెయిమ్‌లో మీకున్న న్యాయపరమైన హక్కులనూ తెలియజేసింది. వాటిలో..

కావాల్సిన డాక్యుమెంట్లు లేవని, లేదా క్లెయిమ్ ఆలస్యమైందన్న కారణంతో బీమా సంస్థ పాలసీదారుల అభ్యర్థనను తిరస్కరించరాదు.

ఒకవేళ క్లెయిమ్‌ను తిరస్కరిస్తే బీమా కంపెనీలు అందుకుగాను లిఖితపూర్వక వివరణను పాలసీదారులకు ఇవ్వాలి.

క్లెయిమ్ నిరాకరణకు బీమా సంస్థ చూపిన కారణాలు పాలసీ నిబంధనలకు లోబడే ఉన్నాయా? అని పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా తప్పిదాలను సరిదిద్దుకోవచ్చు.

నేరుగా క్లెయిమ్‌కు కావాల్సిన ప్రధాన డాక్యుమెంట్లను మాత్రమే బీమా సంస్థలు పాలసీదారుల నుంచి కోరవచ్చు. పాలసీని జారీ చేసేటప్పుడు ప్రామాణిక సూచనల్ని తప్పక చేయాలి.

పాలసీదారులు మర్చిపోయిన పత్రాలను గుర్తుచేయడంలో బీమా కంపెనీలు సహాయం చేయాలి. ఆలస్యం లేకుండా క్లెయిమ్ పరిష్కారమయ్యేలా చూడాలి.

అరకొర పత్రాలు, సమర్పించిన డాక్యుమెంట్లలో తప్పులున్నాయన్న కారణంగా బీమా సంస్థలు క్లెయిమ్‌ల ఆలస్యం, తిరస్కరించడం చేయరాదు.

సాధారణంగా క్లెయిమ్‌కు కావాల్సిన పత్రాలేవి?

- దవాఖాన బిల్లులు, రశీదులు
- డిశ్చార్జి సమ్మరీలు
- డాక్టర్ ప్రిస్క్రిప్షన్
- ట్రీట్‌మెంట్ రికార్డులు
- ఎక్స్-రేలు, రక్త నమూనాలు, ఇతరత్రా పరీక్షల నివేదికలు
- క్లెయిమ్ ఫారం, పాలసీ కాపీ

**గుర్తుంచుకోండి..**

క్లెయిమ్ పరిష్కారంలో బీమా సంస్థ పనితీరు నిరాశాజనకంగా, అభ్యంతరకరంగా ఉంటే.. సదరు బీమా కంపెనీ ఫిర్యాదుల పరిష్కార విభాగానికి పాలసీదారులు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదును అందుకున్న 15 రోజుల్లోగా బీమా సంస్థలు దాన్ని పరిష్కరించాల్సి ఉంటుంది. ఫిర్యాదు చేసినప్పుడు మీకు లభించే రశీదుతో అది ఏ దశలో ఉందన్నది కూడా పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా మీ కైంప్లైంట్‌ను ట్రాకింగ్ చేయవచ్చు. ఒకవేళ బీమా సంస్థ సమాధానం మిమ్మల్ని సంతృప్తిపర్చకపోతే.. ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా' వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించవచ్చు. అయినప్పటికీ న్యాయం జరగలేదని భావిస్తే.. ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించవచ్చు.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం




మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800-24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!




మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

# హోమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!







ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హోమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్స్ చెల్లింపు అనేది ధీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5

మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

# రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ.. పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!



ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడిపెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?



దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

**20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?**

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:**

పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. లేదా సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ అయి ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ భూమి రికార్డులు సరిగ్గా ఉన్నాయో లేదో, అవి ధృవీకరించబడ్డాయో లేదో చూసుకోండి. ఈ ప్రక్రియలు పూర్తి చేయకపోతే మీకు 20వ విడత నిధులు రాకపోవచ్చు.

**మీ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి?**

మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:

ముందుగా, పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి.

హోమ్‌పేజీలో "ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లండి.

అక్కడ "బెనిఫిషియరీ లిస్ట్ లేదా "నో యువర్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

మీ రాష్ట్రం, జిల్లా, ఉప-జిల్లా, బ్లాక్ మరియు గ్రామాన్ని ఎంచుకోండి.

"గెట్ రిపోర్ట్ లేదా "గెట్ డేటా పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఏదైనా సందేహాలుంటే, పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్లు 155261 లేదా 011-24300606 కు కాల్ చేయవచ్చు ఈమెయిల్ చేయవచ్చు.

# రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం.. వారికి ఆ పథకంతో వరం




ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన, తప్పనిసరి అయిన ఘట్టం. ఉద్యోగం చేసేటప్పుడు ప్రతి నెలా ఆదాయం పొందుతారు. విరమణ తర్వాత అది ఆగిపోతుంది. వయసు పైబడడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆదాయం తగ్గిపోవడంతో పాటు వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఇలాంటి సమయంలో చక్కని ప్రణాళిక వేసుకుంటే విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపొచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కొరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళు ్ల, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.

# భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి.. గణనీయంగా పెరిగిన ఎగుమతులు



భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది. అయితే గత పదేళ్లల్లో ప్రభుత్వ చర్యలతో ఎగుమతులు చేసే స్థాయికు ఎదిగింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 80 దేశాలకు భారతదేశ తయారీ రక్షణ రంగ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ 1న ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో బ్రహ్మోస్‌తో పాటు ఇతర బాలిస్టిక్ క్షిపణులైన కే4, కే15, ఆర్టిలరీ గన్స్, టెక్ ఎనేబుల్డ్ రైఫిల్స్ ఇతర దేశాలను ఆకర్షిస్తున్నాయని నిపునులు చెబుతున్నారు .రక్షణ మంత్రిత్వ శాఖ ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ప్రకటనలో రక్షణ ప్రభుత్వ రంగ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో తమ ఎగుమతుల్లో 42.9 శఆతం గణనీయమైన పెరుగుదలను చూపించాయని పేర్కొంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతుల్లో ప్రైవేట్ రంగంతో పాటు డీపీఎస్‌యూలు వరుసగా రూ.15,233 కోట్లు, రూ.8,389 కోట్లు వాటాను సాధించాయి. అయితే 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు వరుసగా రూ.15,209 కోట్లు, రూ.5,874 కోట్లుగా ఉన్నాయి. ముఖ్యంగా రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయి. 2004-14 దశాబ్దంలో రూ.4,312 కోట్ల నుండి 2014-24 దశాబ్దంలో రూ.88,319 కోట్లకు పెరిగాయి.

# నో కాస్ట్ ఈఎంఐ వల్ల లాభమా..? నష్టమా..? నిపుణులు చెప్పే అసలు సత్యాలివే..!




ప్రస్తుత రోజుల్లో చాలా బ్యాంకులతో పాటు ఆర్థిక సంస్థలు నో కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ద్వారా వినియోగదారులకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. అయితే ప్రపంచంలో ఏ వ్యాపారి కూడా నష్టానికి వ్యాపారం చేయాలని అనుకోడు. ఇది చాలా ప్రాథమిక సూత్రం. కానీ ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకులు నో కాస్ట్ ఈఎంఐ రుణాలు ఎందుకు మంజూరు చేస్తున్నాయి? ఈ రుణాలు తీసుకోవడం వల్ల లాభమా? నష్టమా? అనే విషయాలు చాలా మందికి తెలియదు. నో-కాస్ట్ ఈఎంఐ స్కీమ్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్, రిఫ్రిజిరేటర్ వంటి గృహోపకరణాలు ఎక్కువ మంది కొంటున్నారు. గృహోపకరణాలకు ఒకేసారి ఎక్కువ సొమ్ము చెల్లించకుండా తక్కువ డౌన్ పేమెంట్‌తో వస్తువులను సొంతం చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఎలాంటి అదనపు వడ్డీ లేకుండా నెలవారీ చెల్లింపులు చేయడానికి సౌకర్యవంతమైన ఎంపికగా చాలా మంది భావిస్తున్నారు. నో కాస్ట్ ఈఎంఐలు క్రెడిట్ బ్యూరోలకు నివేదిస్తారు కాబట్టి ఈ విధానం క్రెడిట్ ప్రొఫైల్‌ను నిర్మించడంలో కూడా సహాయపడుతుంది. అయితే ఈఎంఐ చెల్లింపులతో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఈఎంఐ మిస్ అయితే వడ్డీ చెల్లించాల్సి రావడంతో పాటు మీ సిబిల్ స్కోర్ పడిపోయే ప్రమాదం ఉంది. అయితే చాలా వరకు నో కాస్ట్ ఈఎంఐకు పడే వడ్డీ వడ్డీని సాధారణంగా విక్రేత, ఓఈఎంలు లేదా ఫైనాన్సింగ్ భాగస్వామి సబ్సిడీ చేస్తారు లేదా ఉత్పత్తి ధరలో పొందుపరుస్తారు. చాలా మంది యువత కొత్తగా క్రెడిట్ కార్డు తీసుకుంటే నో కాస్ట్ ఈఎంఐ వైపు ఆకర్షితులవుతున్నారు. ఎందుకంటే క్రెడిట్ సులభంగా అందుబాటులో ఉండడంతో పాటు సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే క్రెడిట్ స్కోర్‌ను మెరుగు అవుతుంది. కొన్ని సందర్భాల్లో నో కాస్ట్ ఈఎంఐలు ప్రతికూలంగా మారవచ్చు. మీరు తరచుగా వివిధ ప్లాట్‌ఫామ్‌లలో నో-కాస్ట్ ఈఎంఐ ఎంపికలను ఉపయోగిస్తుంటే మీ క్రెడిట్ నివేదికలో మీకు అనేక ఓపెన్ లోన్ ఖాతాలు కనిపించవచ్చు. ఇది మీ క్రెడిట్ నివేదికలో మల్టీ ఓపెన్ క్రెడిట్ లోన్స్‌లా కనిపిస్తాయి. తద్వారా మీ క్రెడిట్ స్కోర్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని అంచనా వేసుకుని నో కాస్ట్ ఈఎంఐ తీసుకుంటే లాభమని, ఈఎంఐ చెల్లింపు మిస్ అయితే మాత్రం చాలా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com